17వ వసంతంలోకి
నవ దిన పత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం | 26 డిసెంబరు 2023 | పేజీలు 12

## క్రిస్మస్ వేడుకల్లో మహిళలకు
# చీరలు పంపిణీ
### ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం నందు జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై క్రైస్తవ సోదర సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, మహిళలకు చీరలను పంపిణీ చేసి, క్రిస్మస్ కేకును కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ క్రీస్తు జన్మదినం వేడుకలు ప్రతి సంవత్సరం ఇక్కడ జరుపుకోవడం చాలా ఆనందముగా ఉందని, రాష్ట్ర ప్రజలు అందరూ సుఖశాంతులతో సంతోషముగా ఉండాలని కోరారు. యేసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమని పేర్కొన్నారు. జీవితం పరిపూర్ణత యేసులో గుప్తమై ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు పాస్టర్ మత్తయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మేజర్ పంచాయతీ సర్పంచ్ ఫ్లోరెన్స్ నిర్మల, మిగతా 02 »

## పంట పండింది..
# ధర పలికింది!

- దానిమ్మ సాగులో అద్భుత దిగుబడులు
- రెండున్నర ఎకరంలో రూ.22 లక్షలు లాభం
- కంటికి రెప్పలా కాపాడా ఫలితం దక్కింది..
- రైతువిజయ నరసింహారెడ్డి

ఏదైనా అనుకుంటే వాటిని ఎలాగైనా సాధించాలనే పట్టుదల తపన ఆరాటం ఉండాలి గాని, ఎంతటి కష్టసాధ్యమైన సాధించవచ్చని నిరూపించాడు ధర్మవరం మండలం రావులచెరువు ఎర్రగుట్టపల్లికి చెందిన రైతు విజయ నరసింహారెడ్డి. ఈ రైతు తనకున్న పొలంలో ఏ పంట సాగుచేసినా, ఫలితం మాత్రం అనుకూలంగానే ఉంటుంది. వీటి వెనుక ఆయనకు ఆ పంటను పండించాలనే తపన ఆయనను ముందుకు తీసుకెళ్తుంది. వాణిజ్య పంటలపై దృష్టి సారించే ఆ రైతు దానిమ్మ సాగులో కూడా మంచి దిగుబడులు సాధించడం అందుకు ప్రధాన నిదర్శనం.

02 పేజీలో



ధర్మవరం మేజర్ న్యూస్ : దానిమ్మ సాగులో పట్టు సడలకుండా మంచి దిగుబడులు సాధిస్తూ రారాజుగా నిలుస్తున్నారు. రెండున్నర ఎకరంలో దానిమ్మ ద్వారా రూ.24 లక్షల నుంచి రూ.25 లక్షలు ఆర్జించడం సామాన్యమైన విషయం కాదు. ఇందుకు ఆ రైతు పెట్టిన పెట్టుబడి మాత్రం కేవలం రూ.మూడున్నర లక్షలు మాత్రమే. జిల్లా వ్యాప్తంగా దాదాపు 60 వేల హెక్టార్లలో దానిమ్మ సాగు చేయగా అందులో 20వేల హెక్టార్లలో ఆయా రైతులు అధిక దిగుబడులు సాధించి పంటపై తమ సత్తా ఏమిటో చాటారు. అందులో ఆర్ ఎర్రగుంటపల్లి కి చెందిన విజయ నర్సింహారెడ్డి ఒకరుగా నిలుస్తున్నారు. దిగుబడి ధర కూడా ఆశాజనకంగా ఉండడంతో దానిమ్మ రైతుల ఇంట ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

**మంచి దిగుబడులు సాధించారిలా..**

ఏడాదికొకసారి పంట చేతికొచ్చే దానిమ్మ సాగు ఒకటి. ఈ సాగుకు తక్కువ నీరు ఓ మోస్తరుగా మందులు పిచికారి చేయాల్సి ఉంటుంది. ఆర్ ఎర్రగుంటపల్లి చెందిన రైతు విజయ నరసింహారెడ్డి తనకున్న పొలంలోనీ రెండున్నర ఎకరంలో ఒక్క దానిమ్మ మొక్కకు రూ.45 ధరతో 630 దానిమ్మ మొక్కలు నాటారు.



## పోలీసు హెడ్ క్వార్టర్స్ చర్చిలో
# ఘనంగా క్రిస్మస్ వేడుకలు
### ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ ప్రసంగిస్తూ....ఏసు క్రీస్తు ప్రేమతో ప్రపంచాన్ని జయించాడన్నారు. ఆ ఆదర్శాలను స్ఫూర్తిగా చేసుకుని ఇతరుల పట్ల ప్రేమతో స్నేహభావంగా ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా సేవాభావం, ప్రేమ, మానవత్వం కలిగి ఉండి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, చర్చి ఫాదర్ వినోద్ కుమార్ , ఎస్బీ సి.ఐ జాకీర్ హుస్సేన్, సి.ఐ సుబ్బరాయుడు, ఆర్ ఐ రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రి స్థలం
# టూరిజం శాఖకు ఇవ్వడం సమంజసం కాదు



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురంలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ట్రస్ట్ కి సంబంధించిన సూపర్ స్పెషాలిటీ మరియు క్యాన్సర్ ఆసుపత్రి భూములలో ఒక ఎకరా భూమిని టూరి జం శాఖకు నిర్దేశించి నట్లు ఉత్తర్వులు జారీ అయిన సందర్భంగా ఏ.పీ.జీ. డి.ఏ. సంఘం అధ్యక్షులు డా.ఎం.రామ స్వామి నాయక్, ఉపాధ్యక్షులు డా. వై.ఎం.ఎస్. ప్రసాద్, కోశాధికారి డా.జి.హేమలత టూరిజం శాఖకు భూములు ఇస్తున్నట్లు వచ్చిన జీవోను రద్దు చేయవలసిందిగా మరియు ఆ స్థలము సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మాత్రమే చెందే విధంగా చేయాలని కోరుతూ అనంతపురం ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ అనంత వెంకట్రామి రెడ్డి గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. శ్రీ అనంత వెంకట్రామి రెడ్డి గారు ఈ విన్నపానికి సాను కూలంగా స్పందిస్తూ ఆసుపత్రికి కేటాయించిన స్థలాన్ని వేరొక శాఖకు అప్పగించడం జరగదు అని హామీ ఇచ్చారు . అనంతపురం మెడికల్ కాలేజ్ మరి గవర్నమెంట్ హాస్పిటల్ ట్రస్ట్ కు సంబంధించిన సర్వే నెంబర్ 326-4 భూమిలో ఒక ఎకరా భూమిని టూరిజం డెవలప్మెంట్ కి ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పరిధిలో ఉన్న స్థలము లో అత్యధిక అన్ని

మిగతా 2లో



## ఆదర్శనగర్‌లో
# దొంగల బీభత్సం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆదర్శనగర్ లో దొంగలు బీభత్సం సృష్టించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండపల్లి ప్రతాపరెడ్డి నివాసం వద్ద సోమవారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు బీభత్సం సృష్టించారు. బయట నిలిచి ఉన్న కారులో ఉన్న విలువైన వస్తువులను దొంగిలించేందుకు వచ్చిన దుండగులు మిగతా 02 »

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వివిధ చర్చలలో సోమవారం నుంచి ఆదివారం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం క్రైస్తవులు వివిధ ప్రార్థన మందిరాల్లో ప్రత్యేకంగా వార్తల నిర్మించారు అనంతరం చర్చలలో కేకులు కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రైస్తవులు బంధువులు స్నేహితులు ఇంటికి



పిలిపించుకొని భోజనం విందులు ఏర్పాటు చేశారు.

## ఆర్డిటి చెక్ డ్యాంను పరిశీలించిన టిడిపి నాయకులు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనప్పలపాడు గ్రామంలో నూతనంగా ఆర్డిటి చెక్ డ్యామ్‌లో సోమవారం నంబర్ వన్ కాంట్రాక్టర్ టిడిపి నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి చెక్ డ్యాములను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉందని వీటివల్ల రైతులకు వర్షాకాలంలో నీటి నిలవడం జరుగుతుందని, బోరు బావుల్లో నీరు ఉత్పత్తి చెందుతుందని గోపాల్



రెడ్డి తెలిపారు. ఎస్సీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మణ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గాయపడిన బిల్డర్ కడ్డీల నాగేంద్రను పరామర్శించిన టిడిపి నాయకుడు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన టిడిపి అభిమాని బిల్డర్ కడ్డీల నాగేంద్ర గత వారం క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఇందుకు సోమవారం నెంబర్ వన్ కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఎలా



జరిగిందని ఆరా తీశారు. త్వరగా మీరు కోలుకోవాలని జరగబోయే ఎలక్షన్లలో చురుగ్గా పాల్గొనాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీటీసీ దడియాల ఓకేనా ఆదినారాయణతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏసుప్రభువు మహనీయుడు

**- మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు**



**యాడికి, మేజర్ న్యూస్ :** ఏసుప్రభు మహనీయుడైన క్రైస్తవుల ఆరాధ్య దైవమని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో ఉన్న ఆగేప చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. చర్చి ఫాదర్ ప్రసాద్ నాయకుల్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు ప్రభువు మహనీయుడని క్రైస్తవుల ఆరాధ్య దైవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎస్సీ సెల్ కన్వీనర్ పండు శ్రీరాములు, రామ్మోహన్ అవుకు రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి స్థలం టూరిజం శాఖకు ఇవ్వడం సమంజసం కాదు

మొదటి పేజీ తరువాయి

వసతులు సదుపాయాలు ఉన్నటువంటి ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రభుత్వం జీవో ఎంఎస్ 237 ను 1998 లో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఆ స్థలంలో నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో రకాల వైద్య విభాగాలను మెడికల్ అండ్ సర్జికల్ ఆంకాలజీ బ్లాక్, క్రిటికల్ కేర్ బ్లాక్, క్యాన్సర్ బ్లాక్,యాగ్నస్టిక్ ల్యాబ్, స్కిల్ ల్యాబ్ కట్టడానికి ప్రపోజల్స్ వచ్చాయి. క్రిటికల్ కేర్ బ్లాకు కన్స్ట్రక్షన్ జరుగుతూ ఉన్నది. రాయల సీమ జోన్ నుండి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు క్యాన్సర్ ఆసుపత్రికి కు ఎంతోమంది రోగులు వస్తూ ఉన్నారు. రోగులకు సంబంధిం చిన అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యం ఇక్కడ అందుబాటులో ఉంది. ఈ విధంగా ఎంతో అభివృద్ధి చెందుతూ ఉన్న ఆసుపత్రిలో వైద్యానికి సంబంధం లేనటు వంటి టూరిజం శాఖకు ఒక ఎకరా భూమి ఇవ్వడం సమంజసం కాదు. ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన స్థలంలో టూరిజం శాఖ ఒక ఎకరా స్థలాన్ని కోరడం చాలా బాధాకరం. ప్రభుత్వ స్థలాలు ఎన్నో ఉన్నాయి దయచేసి వాటిని పరిశీలించి వాటిలో ఆ శాఖకు సంబంధించిన ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు మేలు చేసిన వాళ్ళు అవుతారు.

## క్రిస్మస్ వేడుకల్లో మహిళలకు చీరలు పంపిణీ

మొదటి పేజీ తరువాయి

మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గనిగేరి నాగిరెడ్డి, కనేకల్ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, కనేకల్ టౌన్ కన్వీనర్ టి కేశవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఎంద్రకాయల వన్నూరప్ప, మారంపల్లి మారన్న, కేంగుంట రామిరెడ్డి, మండల జేసిఎస్ కన్వీనర్ హనుమంతరావు, డాక్టర్ సోమన్న, మారెప్ప, పోలీస్ ప్రసాద్, ఫాస్టర్లు, వైస్సార్సీపీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పంట పండింది... ధర పలికింది!

మొదటి పేజీ తరువాయి

మొక్కలు నాటినప్పటి నుంచి ఆ మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ అధికారుల సూచనల మేరకు అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి రాత్రి నిద్రించే వరకు పొలంలోనే ఉంటూ సరైన ఎరువులు వాడడంతో పాటు ఎప్పుడు ఎటువంటి సమయంలో ఏ మందు వాడాలో అవగతం కూడా పెంచుకున్నారు. ప్రధానంగా పశువుల పేడ వినియోగించడం ద్వారా దిగుబడులు బాగా కలిసి వచ్చాయి. ఆ మొక్కలకు నాలుగేళ్ల వయస్సు లాగా ఇప్పటికే మొదటి దశ మంచి పంటను సాధించి పెట్టుబడులను సాధించారు. ప్రస్తుతం నాలుగవ ఏట కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి పంట సాగు చేశారు. ఆయన కష్టానికి మంచి ఫలితం దక్కింది. ఒక్కో చెట్టుకు సరాసరి 40 కేజీల దిగుబడి రావడం ఒక్కో దానిమ్మ అర కేజీ పైగా సైజు రావడంతో అందుకు తగ్గట్టు ధర కూడా భారీగా పలికింది. దాదాపు 24 నుంచి 25 టన్నుల దిగుబడి సాధించడం ఆ రైతుకే దక్కింది. దీంతో టన్ను సరాసరి రూ.98వేలు ధర పలికింది. రెండున్నర ఎకరాకు రూ.3.5 లక్షలు పెట్టుబడి పెడితే రూ.24 నుంచి రూ.25 లక్షలు లాభాలను ఆర్జించారు.

**ఆశాజనకంగా ధర..**

దానిమ్మకు ప్రతిసారి మంచి ధర ఉండనే ఉంటుంది. దానిమ్మ కాయలు ఇతర దేశాలకు ఎగుమతులు జరుగుతుండడం వల్ల ఈ



పంటకు మంచి గిరాకీనే ఉంటుంది. అయితే ఈ కాయకు ఎటువంటి రోగం సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఆ పంటను కొనుగోలు చేయడానికి వ్యాపారులు పోటీ పడుతుంటారు. ప్రస్తుతం దానిమ్మ ధర కాయ సైజు నాణ్యతను బట్టి రూ. 80 వేల నుంచి రూ. 1.5 లక్షల వరకు ధర ఉంటుంది. పెట్టుబడికి ఏడింతలు లాభాలు వచ్చే అవకాశం లేకపోలేదు. రైతు చేయవలసిందల్లా ఆ పంటను కంటికి రెప్పలా కాపాడుతూ తెగుళ్లకు తగ్గట్టు ముందుగా మందులు పిచికారి చేయడం వల్ల మంచి దిగుబడులు సాధించడానికి వీలవుతుందని రైతులు పేర్కొంటున్నారు.

### సాగుచేసే పంటను కన్న బిడ్డలా చూస్తా...

**అందుకే దిగుబడులు వస్తున్నాయి : రైతు విజయ నరసింహారెడ్డి**

సాగు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అది ఏ పంటఅయినా నష్టాలను చవిచూడక తప్పదు. అలా కాకుండా సాగు చేసిన పంటను కంటికి రెప్పలా కాపాడుతూ ఆ పంటను ఎలాగైనా సాధించాలని పట్టుదల ఉన్నప్పుడే సాధించవచ్చు అన్నారు. తాను దానిమ్మ సాగు చేసినప్పటి నుంచి పొలాన్ని వదిలి ఇంటికి వచ్చిన దాఖలాలు తక్కువే. పొలంలోనే ఉంటూ ఎప్పటికప్పుడు ఎటువంటి ఎరువు వాడాలో అవసరమైతే వ్యవసాయ అధికారులును అడిగైనా ఆ సమస్యను పరిష్కరించుకుంటా. అలా చేయడం వలన తాను ఏ పంట సాగు చేసిన మంచి దిగుబడులే వస్తున్నాయి. ఒక్కొక్కసారి మంచి దిగుబడులు సాధించిన ధర లేక నష్టాలు చవి చూసిన సందర్భాలు లేకపోలేదు. దానిమ్మ సాగు వల్ల ధర ఎంత తక్కువైనా చివరికి పెట్టుబడులైన



దక్కుతాయి. అందుకే దానిమ్మ సాగుపై దిష్టి సారిస్తున్నా. ప్రస్తుతం రెండున్నర ఎకరంలో రూ 3.5 లక్ష పెట్టుబడి పెట్టి రూ. 24లక్షలకు పైగా రాబడి సాధించా. మంచి దిగుబడి సాధించి నందుకు ఎంతో ఆనందంగా ఉంది.

## విశ్వవాణి ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** సోమవారం క్రిస్మస్ జన్మదినం సందర్భంగా శెట్టూరు మండల కేంద్రంలో గల విశ్వవాణి ప్రార్థన మందిరంలో సంఘ



పెద్దలు టైగర్ వన్నూరుస్వామి, నాగభూషణ, అంజినప్పలు ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం చర్చి పాస్టర్ రెవరెండ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శెట్టూరు గ్రామ సర్పంచ్ యు, కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ రెడ్డి, లింగప్ప, పాస్టర్ వన్నూరుస్వామి, తిప్పేస్వామి మొదలగువారు పాల్గొని, మాట్లాడుతూ విశ్వ మానవాళికి శాంతి, కరుణ దయ, ప్రేమ, త్యాగాలను అందించిన యేసు క్రీస్తు సత్యదేవుడు అని కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదర్శనగర్‌లో దొంగల బీభత్సం

మొదటి పేజీ తరువాయి

చప్పుడు చేయడంతో ఒక్కసారిగా పక్కనే ఉన్న యువకుడు చుట్టుపక్కల వారు మేల్కొని అలికిడి చేయడంతో ఒక్కసారిగా దుండగులు రాళ్లతో దాడి చేయడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దొంగలను పసిగట్టామన్న కసితో ఒక్కసారిగా దాడికి పాల్పడినట్లు యువకుడు తెలిపాడు. ఈ ప్రమాదంలో యువకుడు తలకు తీవ్ర గాయం కావడంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. గుర్తుతెలియని దుండగులు బండపల్లి ప్రతాపరెడ్డికి చెందిన వాహనాన్ని ధ్వంసం చేసి కారు అద్దాలను పగలగొట్టారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బండపల్లి ప్రతాపరెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జేసీ ప్రభాకర్ రెడ్డి నిరసన

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి మున్సిపాలిటీలోనూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1కి డివైడర్ల మధ్య విద్యుత్ స్తంభాలకు విద్యుత్తు దీపాలను మునిసిపల్ ఉద్యోగులు సోమవారం అలంకరిస్తున్నారు.విద్యుత్ దీపాల మరమత్తుల కోసం స్తంభాలకు ఉన్న వైసీపీ జెండాలను మున్సిపల్ ఉద్యోగులు తొలగిస్తూ ఉండగా వైసిపి నాయకులు అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నో అనడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి



చేరుకున్నారు. ఈ విషయం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి దృష్టికి రావడంతో సిబి రోడ్డు వద్దకు చేరుకుని జెండాలు తొలగించాలని రోడ్డుపై నిరసన తెలిపారు.

# ఘనంగా పాపుల రక్షకుడు జన్మదిన వేడుకలు

**-ప్రత్యేక ప్రార్థనలతో కిక్కిరిసిన చర్చిలు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పాపుల రక్షకుడు ఏసుక్రీస్తు జననం దినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి మండల వ్యాప్తంగా క్రిస్మస్ సందడి నెలకొంది క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో షాలేము క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ ప్రార్థన మందిరంలో సంఘ నాయకులు పి జాన్ పాల్ మరియు సంఘ కాపరి పి జాన్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు 2023 వ సంవత్సరము క్రిందట మానవునిగా కన్యకైన మరియ గర్భమందు పరిశుద్ధాత్మ ద్వారా మానవులు చేసిన ప్రతి పాపమును పవిత్ర పరచుట కొరకై యేసు క్రీస్తు మానవుడిగా జన్మించాడు. ఆయన జన్మించిన పిమ్మట ముప్పై మూడున్నర సంవత్సరాలు భూమిమీద మానవుని రూపంలోనే ఉన్నాడు మానవుల కోసం మరణించి మరణాన్ని తిరిగి మృత్యుంజయుడుగా లేచినట్లుగా పేర్కొన్నారు క్రిస్మస్ సందర్భంగా చిన్నపిల్లలు నాట్యాలతో ఆరాధనలతో వాయిద్యాలతో సంబరాలు అంబరానికి అంటేలాగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపించారు. ప్రార్థన మందిరాలు భక్తులతో ఎంతో రద్దీగా కిటికీటలాడాయి ఆశ్చర్యకరంగా భక్తులు క్రమముగాను భయముతో శ్రద్ధతోను క్రిస్మస్ వేడుకలను పవిత్రంగా జరుపుకున్నారు ఎక్కడ చూసినా భక్తులు కొత్త కొత్త దుస్తులతోనూ అలంకరణలతో నిండిన ప్రార్థన మందిరాలు దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా ప్రత్యేకంగా ప్రార్థనా ఆరాధన ఆలాపనలు వాయిద్యాలతో పిల్లల నాట్యాలతో ప్రతి గ్రామాన నలుమూలల క్రిస్మస్ సందేశాన్ని ప్రకటిస్తూ క్రిస్మస్ వేడుకలను ఘనముగా నిర్వహించారు. కలుగోడు యెరూషలేము ప్రార్థన మందిరంలో చిన్న పిల్లలు నాట్యం ప్రత్యేక క్రిస్మస్ కిట్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో షాలేము క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ ప్రార్థన మందిరం నాయకులు జాన్ పాల్, కాపరి జాన్సన్, గోనభావి సంఘ పెద్ద డేవిడ్ రెడ్డి, పైయింటి తిమోతి కలుగోడు సమూయేలు సంఘ పెద్దలు సంఘ సభ్యులు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

**-మర్యాదపూర్వక కలిసిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియో జకవర్గమైన పులి వెందులకు చేరుకున్నారు. పులివెందులలో క్రైస్తవ సోదరులు ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలలో కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొనేందుకు కడప జిల్లా పులివెందులకు విచ్చేసిన సందర్భంగా తాడపత్రి పట్టణానికి చెందిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత తాడిపత్రి రాజకీయాలపై చర్చించినట్లు విశ్వతినీయ సమాచారం.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఉన్నత పాఠశాల నీడలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పదుల సంవత్సరాల తర్వాత కలిసి వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరప్ప, పూర్వ ఉపాధ్యాయులు గురు సిద్ధమూర్తి, కిష్టప్ప, వెంకటేశులు, విజయ్ భాస్కర్, స్వర్ణలత, శివకుమార్ లను పూర్వపు విద్యార్థులు ఘనంగా సన్మానించి వారి ఆశీసులు అందుకున్నారు. ఈ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న విద్యుత్ సమస్యలపై ధర్నా..

**-విజయవంతం చేయాలని బిజెపి పిలుపు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్యుత్ సమస్యలపై ఈ నెల 27న ధర్మవరం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ఆ ధర్నాను విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలతో అటు ప్రజలు ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టినట్లు వ్యవహరించడం దారుణమని తెలిపారు. చేతికొచ్చిన పంటను అందేలోపే విద్యుత్ సమస్యలతో లక్షల్లో రైతులు నష్టపోతున్న, ప్రభుత్వం ఆదుకోలేకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నాయకులు గోనుగుంట్ల సూర్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ లు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కావున పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు భక్తవత్సలం, సిద్దయ్యగుట్ట హరి, మైనారిటీ జిల్లా నాయకులు నబీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పాల్, జాన్సన్‌కు కలెక్టర్, ఎమ్మెల్యేల ప్రశంసలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** గుమ్మఘట్ట మండలం గోనభావి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు ఇంచార్జీ కలెక్టర్ కేతన్ ఖర్గే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శింగనమల మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్ జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు చేతుల మీదుగా శాలువా కప్పి మెమెంటో అందించి ఘనంగా సన్మానం చేశారు. క్రిస్మస్ సందర్బంగా అనంతపురం జిల్లా కేంద్రం లో క్రిస్టియన్ మైనారిటీ ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వం అధికార క్రిస్మస్ లో ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కేతన్ గార్గ్ అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకట రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ,ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం, అహ్మద్ గోనభావి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములను జాన్ పాల్ జాన్సన్ ఒకే వేదికపై ఆశీనులై కలెక్టర్ ప్రసంశలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య విజయభాస్కర్ రెడ్డి జిల్లా మైనారిటీ అధికారి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కరపత్రాల కలకలం

**-తాడిపత్రి ఎమ్మెల్యేగా దోచుకునే వాడు వద్దు- అభివృద్ధి చేసేవాడు ముద్దు అంటూ కరపత్రాలు ముద్రణ**






**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై కరపత్రాలు పట్టణంలో కలకలం సృష్టించాయి. తాడిపత్రి ఎమ్మెల్యేగా పెద్దారెడ్డి ఎన్నికైన నాలుగు సంవత్సరాల కాలంలోనే దాదాపు అధికారికంగా 190 ఎకరాల భూమి కొన్నారని, అనధికారికంగా ఎంత ఉంటుందో అంటూ ఆ కరపత్రంలో ముద్రించారు. పుట్లూరు యల్లనూరు మండలాలలోని సోలార్ ప్లాంట్లకు సంబంధించిన భూమిని వాటి యజమానులను భయపెట్టి దోచుకున్నాడని ఆరోపించారు. తాడిపత్రి ఎమ్మెల్యేగా దోచుకునే వాడు వద్దు - అభివృద్ధి చేసేవాడే ముద్దు అంటూ ముద్రించారు. అలాగే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రభుత్వ భూములను సైతం ఆక్రమించారని, కొండలను, గుట్టలను, అటవీ భూములను సైతం అక్రమించారని అందులో ముద్రించారు.

## ప్రారంభమైన పంచముఖ ఆంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాలు



**ధర్మవరం మేజర్ న్యూస్** పట్టణంలోని చెలిమి వద్ద శ్రీ సీతారామ లక్ష్మణ పంచ ముఖ ఆంజనేయస్వామి మరియు ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవోే ఎతంగా సోమవారం ప్రారంభ మయ్యాయి. శ్రీ సీతారా మాంజ నేయ స్వామి దేవాలయ చెలిమి జీర్ణోదరణ సంఘం ఆధ్వ ర్యంలో ఈ ప్రతిష్ట మహోత్సవ కార్య క్రమాలు భారీ ఎత్తున కొనసా గుతున్నాయి. 25 నుంచి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 29వ తేదీన వేలాదిమంది భక్తాదుల సమక్షంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవూపేతంగా జరగనున్నాయి. 25వతేదీన ఉదయం 9 గంటలకు గోపూజ, గంగపూజ పుణ్యాహవాచనము , దేవనంది రుత్విగరణము కంకణ ధారణ, కలశ స్థాపన, రుద్రాభిషేకము, మహాగణపతి, రుద్ర దుర్గా మన్య హోమములు, మంగళ హారతి సాయంత్రం కలశపూజ, దీక్షాహోమములు, జప పారాయణము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం పార్థసారథి, పళ్ళెం వేణుగోపాల్, అధ్యక్షులు బండారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు డి. ఎం. సుందరేశన్ , కార్యదర్శి పామయ్యగారి లక్ష్మీనాథ్, జాయింట్ కార్యదర్శి కోటం హేమంత్ కుమార్, కోశాధికారి ఊడుగుండ్ల వెంకట నరసింహులు, ఆలయ ప్రధాన అర్చకులు మోహన స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపినుండి 29 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పాతఅడగలి గ్రామంలో వైయస్సార్ పార్టీ నుంచి 29కుటుంబాలు బడుగు బలహీన వర్గాల ప్రజల నాయకుడు టిడిపి పోలిట్ బ్యూరో మాజీ మంత్రివర్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు కాల్వ శ్రీనివాసులు మండల కన్వీనర్ డి హనుమంత్ రెడ్డి, మోహన్ రెడ్డికి పాత హడగిలి టిడిపి కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం మాజీ మంత్రివర్యులు కాలువ శ్రీనివాసులు ప్రసంగిస్తూ మండల పరిధిలో పాతా హొడగలి గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి 29 కుటుంబాలు టిడిపిలోకి చేరడం మా టిడిపి పార్టీకి చాలా ఆనందకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరేహాల్ మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, టిడిపి క్లస్టర్ 1 ఇంచార్జ్ పటేల్ మోహన్ రెడ్డి, చర్లపల్లి ఎంపిటిసి మొండి మల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ మురడి గంగాధర్ మరియు నాయకులు, లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేయండి



అగళి మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వైయస్సార్ పార్టీ శ్రేణుల కు సూచించారు. సోమవారం శ్రీ శని మహాత్ముని దేవాలయం వద్ద పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తిప్పే స్వామి హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ నేడు మంగళవారం నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మన పార్టీ నాయకులు ముందుండి జరిపించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తొలుత సచివాలయం పరిధిలో కో కో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర పోటీలను అగళి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నారని ఇదివరకే ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న క్రీడాకారులు పోటీలో పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి సచివాలయానికి ఇదివరకే స్పోర్ట్స్ మెటీరియల్ ను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రైజ్ మనీ బహుమతి అందజేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

### – శుభాకాంక్షలు తెలిపిన పరిటాల శ్రీరామ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : క్రైస్తవులకు అత్యంత ప్రాముఖ్యమైన, పవిత్ర దినమైన క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవు లందరూ ఆనందంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని మండల పరిధిలోని అన్ని చర్చిలకు ధర్మవరం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అందజేసిన కేకులు, శుభాకాంక్షలు స్థానిక నాయకులు అందజేశారు. అన్ని ప్రార్థన మందిరాలలో ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ను చర్చి ఫాదర్ లు నిర్వహించి దీవెనలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్ర బాబు వారి కుటుం బానికి పరిటాల సునీత పరిటాల శ్రీరాములకు, తెలుగుదేశం పార్టీపై ప్రభుత్వ ఆశీస్సులు లభించి వారికి విజయం కలగాలంటూ ప్రార్థనలు నిర్వహిం చారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## యాడికిలో తగ్గిన చికెన్ ధరలు..

## పోటాపోటీగా మార్కెట్లో విక్రయాలు

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని గత కొన్ని రోజులుగా చికెన్ వ్యాపారస్తులు పోటాపోటికి పడి చికెన్ ధరలు తగ్గించుకుంటూ వస్తున్నారు గతంలో కొందరు రూ.180లు పలికిన ధర ప్రస్తుతం రూ.120లు, రూ.130లు, రూ.140లు అంటూ చికెన్ వ్యాపారస్తులు చికెన్ భోజనం ప్రియులకు తగ్గింపులకు అందజేస్తున్నారు. ఒకరికొకరు పోటీపడుతూ వ్యాపారాన్ని ముందుకు సాగిస్తున్నారు. గత కొన్ని నెలలుగా స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద చికెను మార్కెట్ ధర కన్నా రూ.140లకు ప్రజలకు అందజేశారు. ప్రస్తుతం స్థానిక మైన్ బజార్లో విక్రయిదారులు వాటిని రూ.120లకే అమ్ముతూ ప్రజలకు మరింత చెరువులో వెళ్లిపోయారు. ఇది పోటీ తత్వమా లేక వారి వ్యాపారం పెంచుకోవడానికి లేక చికెన్ మంచిది కాదా ఎందుకు ఇలా రేట్లు తగ్గిస్తున్నారని ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఏది ఏమైనా చికెన్ భోజనం ప్రియులకు మాత్రం చికెను సరసమైన అందుబాటు ధరలకు రావడం ప్రజల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవి ఎంత మటుకు నిజమో అబద్ధమో తెలియదు మొత్తం పైన ఒకరిపై ఒకరు పోటీ తత్వం పెంచుకొని చికెను ధరలు తగ్గించడంతో నిరుపేదలు కూడా కూరగాయల కొనేదానికన్నా రోజు చికెన్ తినడమే మిన్న అంటూ కొద్దిపాటి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. చికెన్ ధరలు తగ్గిపోవడంతో ప్రజలు కూడా ఊపిరి పీల్చుకుంటున్నారు.



# ప్రజల దాహార్తిని తీరుస్తున్న టీడీ కుటుంబం

### – సేవకు మారుపేరు ఆ కుటుంబం..



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** భూమాత ఉన్న ప్రతి ఒక్కరికి నీరే ప్రాణ దార. ప్రతి జీవి బ్రతకాలంటే మంచినీరు ముఖ్యం.. అందుకు తగ్గట్టుగా దేవుడు అందించలేక పోయినా మానవుడుగా ప్రజలకు మంచినీళ్ల సాయం అందించి టి. డి. సేవా గుణం చాటుతున్నారు కుటుంబ సభ్యులు. నల్లమాడ మండలంలో గతంలో ఫ్లోరైడ్ నీళ్లు తాగి ఎన్నో సమస్య లకు గురై.. ఆస్పత్రులు పాలైన సంఘటనలు కూడా జరిగాయి. వీటిని గుర్తించిన నల్ల మాడ గ్రామానికి చెం దిన దివంగత టీడీ రామకృష్ణా రెడ్డి ఆయన కుమారులు టీడీ రఘునాథ్ రెడ్డి, టిడి కేశవరెడ్డి, టిడి కృష్ణ సుమన్ రెడ్డి, దివంగత మధుసూ దన్ రెడ్డిలు. ప్రజల దాహార్తిని తీర్చడానికి నడుము బిగించి.. లక్షలు విలువ చేసే సామాగ్రిని తెప్పిం చుకొని ప్రజల అనారోగ్యం కు గురికా కుండా ఉండేందుకు సమాయత్తమై ఉచిత మంచినీటి శుద్ధ జలం ప్రాజెక్టును ఊరి నడిబొడ్డున ఏర్పాటు చేశారు. ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కు 20వేల లీటర్ల నీళ్లను అందించడం జరుగు తోంది. వీటిని నిర్వ హణ ఖర్చులు భరిస్తూ ప్రజలకు మంచినీళ్లు అందించడం ఆశ మాషా పనికాదు. నాలుగున్నర సంవత్స రాలుగా ప్రజలకు ఉచిత మంచినీళ్లు అందించి దాతృత్వం చాటుకుంటున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు అవుతున్న వాటి ని భరిస్తూ ప్రజలకు మంచినీరు అందిం చడం జరుగుతుంది. ఇదిలా ఉండగా టి డి రామకృష్ణారెడ్డి పేరుతో ఎన్నో సేవా కార్యక్రమా లను నిర్వహిస్తూ ప్రజలకు అపన్న హస్తం అందిస్తున్నారు. పేద విద్యార్థులకు చదువు కునేందుకు వారిని ఆశ్రయించిన వారికి తామున్నామంటూ భరోసా కల్పించి, ఆర్థిక చేయూతనందించి వారికి అన్ని విధాల తమ వంతు సహాయం చేయడం కూడా జరుగుతుంది. నల్లమాడ మండలం నుండే కాకుండా పుట్టపర్తి నియోజకవర్గం పూర్వ పు నల్లమాడ నియో జవర్గం తమ బంధువర్గంలో గతంలో అనేక మంది రాజకీయ నాయకులు ఉండడం తోపాటు సేవా కార్య క్రమాలను అప్పటి నుంచి అలవర్చుకొని ముందుకెళ్లడం జరు గుతోంది. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్రంలో అన్ని స్థాయి లలో నాయకులతో మంచి సన్నిహిత సంబంధాలు, పరిచ యాలు ఉండడం కూడా రాజకీయంగా ఎదగడానికి ఎంతో దోహదపడుతోంది. ఈ క్రమంలోనే కరోనా కష్టకాలంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలలో నిత్యవసర సరుకులు తోపాటు కూరగాయ లను ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. అప్పట్లో కూడా కూరగాయలు బెంగళూరు, హైదరా బాద్ ఇతర పట్టణాల తోపాటు రైతుల వద్ద నుంచే కొనుగోలు చేసి వాటిని తెప్పించి ప్రజల కు పంపిణీ చేసారు. దీంతో ఆ కుటుంబం వద్దకు సహాయం కోసం ఎవరు వెళ్లినా సహాయం చేసి మానవత్వం చాటుకోవడం జరుగు తోంది. ప్రతి ఒక్కరికి మంచినీళ్లు అందించి అందరి మదిలోనూ.. గతంలో సాయిబాబా నీళ్లు ఇచ్చి దేవుడు ఎలా అయ్యాడో నల్ల మాడలో టిడి రామ కృష్ణారెడ్డి కుమారులు ప్రస్తుతం అలా అవుతు న్నారు. నల్లమాడ ఎస్సీ కాలనీలో అదేవి ధంగా ఇతర మండలం నుంచి వలసవచ్చి తల్లి ని కోల్పోయి తండ్రి అనారోగ్యం గురై దిక్కు లేకుండా ఉండడాన్ని గమనించి ఆ చిన్నారి బాలిక కుతాను ఉన్నా నంటూ ఇంటి నిర్మాణం కోసం లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందిం చి మానవత్వం చాటు కున్నారు. అంతేకాకుం డా నల్లమాడ ఎస్సీ కాలనీ తో పాటు ఇతర ప్రాంతాలలో కూడా అనేకమందికి ఆర్థిక సాయం అందించడం కూడా జరిగింది. ఇది లా ఉండగా ఆ కాలనీ లో నేటికీ ఆ కుటుంబం అంటే ఎనలేని ప్రేమ గౌరవం కూడా ఉన్నా యి. దీంతో రాజకీయ పరంగా పుట్టపర్తి నియోజకవర్గంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకొని ముందు కెళ్లడం పదిమందికి సహాయం చేయడం టిడి కృష్ణ సుమన్ రెడ్డి స్వభావంగా ఉంది. ఏది ఏమైనా టి డి వారి కుటుంబం చేస్తు న్న సేవలు మండలం లో ఏనలేనివుగా ఉన్నాయి.



## పామిడిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



అనంతపురం, మేజర్ న్యూస్ : పామిడి పట్టణంలోని స్థానిక సీఎస్ఐ చర్చి నందు సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చిలో సర్వాంగ సుందరంగా నిర్వాహకులు చర్చి ను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి ప్రార్థనలు చేస్తూ యేసుప్రభును సమరిస్తున్నారు క్రైస్తవలు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి వచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ క్రీస్తు యొక్క జననం గురించి సందేశాన్ని వివరించారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

కదిరి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే పథకాలు అందజేస్తున్నారు. వాలంటీర్లకు వేతనాలను రూ. 750 లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం వల్ల సోమవారం కదిరి పట్టణంలో వాలంటీర్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రానున్న రోజులలో మరింతగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.



## యూరియా కలిపిన నీరు తాగి రెండు ఆవులు మృతి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెలుగుప్ప తాండలో గిరిధర్ నాయక్ రైతుకు చెందిన పశువులను మేపుకు తీసుకెళ్లగా, నీళ్లు త్రాపించుదామని వెళితే ప్రమాదవశాత్తు యూరియా కలిపిన నీరు తాగి వెంటనే మృతి చెందాయని ఈ విషయం పశువైద్య సిబ్బందికి తెలిసిన వెంటనే సంఘటన స్థలమునకు చేరుకునే లోపు పశువులు మృతి చెందాయని పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలియజేశారు. సుమారుగా 90,000 రూపాయలు నష్టం జరిగిందని రైతు వాపోయారు.

## కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని సీఎంకు వినతి

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు కోల్డ్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ పులివెందుల పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మార్కెట్ యార్డ్ చైర్మన్ సుజాత వినతిపత్రంతో విన్నవించారు. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తే కదిరి ప్రాంతం రైతులకు, వ్యాపారులకు అనుకూలంగా ఉంటుందని ముఖ్యమంత్రిని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉన్నారు.



## రాచానపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం రాచనపల్లి గ్రామంలోని యేసు కృపా మందిరంలో క్రిస్మస్ ఆరాధన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దైవ సేవకులు యేసు కృపా మందిరం వ్యవస్థాపకులు రెవ. రెడ్డివారి నేహెమ్యా నాగరాజు ముఖ్య సందేశాన్ని అందించారు. తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షణ అని, ఆయనకు యేసు అను పేరు పెట్టుదురు పాపులను రక్షించుటకు యేసు క్రీస్తు ఈ లోకం లోనికి వచ్చాడని తెలిపారు. నమ్మిన ప్రతీ వానికి పరలోక మార్గం,నిత్య జీవము, ఇచ్చుటకు వచ్చాడని తెలిపారు. దేవుడు ప్రేమామయుడు, కుల,జాతి, మత భేదం లేకుండా అందర్నీ ఒకేరీతిగా ప్రేమించి,క్షమించి,ఆదరించి సమస్త మానవులకు మోక్షాన్ని ఇచ్చుటకు శరీరదారిగా ఆయన ఈ లోకంలోకి వచ్చాడని తెలిపారు. యేసు ప్రభువు ఈ లోకంలో వున్నపుడు చేసిన కార్యాలను గురించి వివరించి అనేక హృదయాలను కదిలించే శక్తివతమైన వాక్య సందేశాన్ని అందించారు. అనంతరం క్రీస్తు ప్రేమకు మాదిరిగా పేద,వృద్ధ,విధవరాల్లకు సేవకులు.నవీన్ కుమార్ ,రెడ్డివారి నెహెమ్యా నాగరాజు , సిస్టర్. లీన నవీన్, యేసు కృపా మందిరం తరుపున చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి యేసు క్రీస్తు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## గోపుర నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళం

**– ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : పాత ఎస్సీ కాలనీలో కొలువు తీరిన అంకాలమ్మ గుడి గోపురాన్ని దాదాపు రూ.5 లక్షలతో నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం వెంకటా పురం గ్రామంలోని శ్రీ అంకాలమ్మ గుడి నూతన గోపురానికి ఆయన భూమి పూజ చేశారు. ముందుగా కాలనీలోని స్థానికులు, నాయకులు, స్వాగతం పలికారు.గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గారి దృష్టికి ఎస్సీ కాలనీకి చెందిన స్థానికులు గుడి గోపుర నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే గారి సహకారంతో దాదాపుగా రూ.5 లక్షలు ఖర్చుతో గోపురాన్ని నిర్మించనున్నారు. అడిగిన వెంటనే సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే దంపతులకు కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గువ్వల రాజశేఖర్ రెడ్డి , జడ్పీటీసీ నీలం భాస్కర్ , ఎంపీటీసీ కుల్లాయప్ప , ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కాటమయ్య , వైఎస్సార్సీపీ నాయకులు పెద్దిరెడ్డి , బాల కృష్ణా రెడ్డి ,నారాయణ రెడ్డి , వెంకటరామిరెడ్డి , చిన్న నాగముని , రామ చంద్ర , నడిపి పుల్లన్న , బాలప్ప, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

రాయదుర్గం టౌన్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తమ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ చేపడుతున్నటువంటి నిరవధిక సమ్మె 14వ రోజు సందర్భంగా రాయదుర్గం పట్టణంలో ఆదివారం క్రిస్మస్ ను సందర్భంగా కేక్ కట్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె పట్ల స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. స్వయాన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అంగన్వాడి వర్కర్లను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం ఏంటని ప్రశ్నించారు. అందుకనే క్రిస్మస్ సందర్భంగా కనీసం ఏసుప్రభు అయినా ముఖ్యమంత్రి కి మంచి బుద్ధిని ప్రసాదించి అంగన్వాడి వర్కర్ల చేస్తున్నటువంటి సమ్మె పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మా సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి మా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని రానున్న రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ, శోభ లతా హేమలత, రాయదుర్గం మండలం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వ పథకాలు

రొళ్ల, మేజర్ న్యూస్ : దేశంలో అన్ని వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రజల ముంగిటకు తీసుకెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం అమలు చేసినట్లు ఎంపీడీఓ ఆజాద్, వివరించారు. సోమవారం హులికుంట గ్రామంలో అన్ని శాఖల అధికారులతో సదస్సు నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల క్యాలండర్ ను అవిస్కరించారు. స్థానికులచే సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు.అదే విదంగా క్యాలండర్ పై క్యూ ఆర్ కోడ్ పై మొబైల్ తో స్కానింగ్ చేస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ డిస్ ప్లే అవుతాయన్నారు.



ఆ తరువాత పథకాలను తెలుసుకుని అర్హత ఉంటే లబ్ది పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ చిదానందప్ప, ఏపీఓ ఓబుళప్ప, ఏఓ రాజ్యలక్ష్మి, ఈ ఓ ఆర్డీ కృష్ణప్ప, ఐ సీ డీ ఎస్ సూపర్వైజర్ సన్నమ్మ, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రుద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..



కదిరి, మేజర్ న్యూస్ : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సి అండ్ ఐ ఇమ్మానుయేల్ చర్చిలో, సియోన్ బ్లెస్సింగ్ మినిస్ట్రీస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్టిన్ సోదర, సోదరీమ ణులకు క్రిస్మస్ శుభా కాంక్షలు తెలియ జేశారు. ప్రేమ, కరుణ, సహనం, దాతృత్వం వారి జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు వివరించారన్నారు. క్రీస్తు మార్గం ఆచర ణీయం, వారి అడుగు జాడల్లో మనమంతా నడవాలన్నారు. క్రీస్తు ఆశీస్సులతో సమస్త ప్రజానీకం సుఖసం తోషాలతో ఆయురా రోగ్యాలతో జీవించా లని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకు న్నారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు పరికి సాదిక్, ప్రణీత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఇస్మాయిల్, మహ మ్మద్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : రాప్తాడు మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన గొల్ల నారాయణస్వామి, గొల్ల రాజమ్మ దంపతుల రెండవ కుమారుడు గొల్ల రవితేజ (25) రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి వివరాల్లోకెళితే.. రవితేజ డిగ్రీ వరకు చదువుకున్నాడు. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ తల్లి తండ్రికి వ్యవసాయంలో సహాయం చేస్తూ ఉన్నారు. ఆవుల దాణా కొరకు జి.కొత్తపల్లి గ్రామం నుండి స్కూటీ మీద పనిమీద అనంతపురం నకు వెళుతుండగా కక్కలపల్లి గ్రామం దగ్గరకు రాగానే వెనుక వైపు నుండి వస్తున్న ఎపి 03 పిసి 7095 బొలెరో వాహనం స్కూటీని బలంగా ఢీ కొట్టడంతో రవితేజ అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి వివాహం కాలేదు. సమాచారం తెలుసుకున్న అనంతపురం రూరల్ ఎస్ఐ ప్రవీణ్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నపలంగా కన్న కొడుకు ప్రమాదంలో మరణించడంతో తల్లి సమస్యలు పడిపోయారు ఆమెని కూడా ఆసుపత్రికి తరలించారు. కుటుంబం మొత్తం శోక సంద్రంలో మునిగింది. యువకుడి దుర్మరణం గ్రామంలో ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది.



## చెత్త దిబ్బల మధ్య కుట్టు శిక్షణ కేంద్రం

రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలో మహిళలకు ఉపాధి కోసం పుర పథకం కింద ప్రారంభిం చిన కుట్టు శిక్షణ కేంద్రం నేడు చెత్తదిబ్బల మధ్య దీనంగా దర్శనమి స్తోందని మాజీ మం త్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా రాయదుర్గం పట్టణం లోని కుట్టు శిక్షణ కేంద్రం దుస్థితిపై సోమవారం ఆయన 37వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. రాయదుర్గం గార్మెంట్స్ పరిశ్రమకు ప్రసిద్ది చెందిందన్నారు. పూర్వం చేనేత పరిశ్రమను నమ్ముకొని ఇక్కడి ప్రజలు జీవనం సాగించేవారన్నారు. చేనేత పరిశ్రమకు గడ్డు కాలం దాపురించి మగ్గాలన్ని మూతపడిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా దుస్తుల తయారీని ఇక్కడి వారు ఎంచుకున్నారన్నారు. ప్రస్తుతం వేలాది కుటుంబాలు రాయదుర్గంలో దుస్తుల తయారీపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ఆరంగంలో మహిళలకు వృత్తి నైపుణ్యం పెంచడంతో పాటు స్వయం ఉపాధి కల్పించాలని పుర పథకం కింద భవనాన్ని గతంలో నిర్మించారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో టాటా సంస్థను ఒప్పించి వారి అధ్వర్యంలో కుట్టు శిక్షణ, దుస్తుల తయారీ కేంద్రాన్ని నిర్వహించా మని తెలిపారు. వైసిపి ప్రభుత్వం నిర్దాక్షిణంగా ఈ కేంద్రాన్ని నాలుగేళ్లు మూసేసిందన్నారు. గార్మెంట్స్ కార్మికులపై అతనికి ఏమా త్రం శ్రద్ధ లేదన్నారు. ఈ చెత్త ప్రభుత్వాన్ని దింపేయడానికి అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## విశ్వరూపం చూపిస్తున్న కుక్కలు

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** నగరంలో కుక్కలు ప్రజలకు విశ్వరూపం చూపిస్తున్నాయి. ఏ సందులో చూసిన కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లలు, పెద్దలను వెంబడిస్తూ కరుస్తున్నాయి. సోమవారం స్థానిక 13 వార్డ్ ఉమా నగర్ లో కుక్కలా దాడికి తీవ్రంగా గాయపడిన చిన్నారి, మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు ఫిరియదులు చేసిన పట్టించుకునే పాపాన పోలేదు. అధికారుల నిర్లక్ష్యం వాళ్ళ నగరంలో ప్రతి రోజు ఇలాంటి ఘటనలు చూడాల్సొస్తుంది, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎటు పోవాలో, ఏమి చేయాలో తెలియక,సరైన వైద్యం అందక దిక్కు తోచని స్థితిలో తల్లిదండ్రులు బాధపడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయం**
**-టిడిపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు**



**ధర్మవరం, మేజర్ న్యూస్** ఏసుప్రభు జీవనం ప్రపంచవ్యాప్తంగా అందరికీ ఆదర్శప్రాయమని తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన యేసు మార్గ నిర్దేశకుడని 25 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు.
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్నివార్డులలోని చర్చిలలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ సూచనల మేరకు 'సోమవారం పట్టణంలోని అన్ని చర్చిలలో టీడీపీనాయకులు కేక్కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. లక్ష్మీచెన్నకేశవపురంలో చర్చిలో 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేనిప్రసాద్నాయుడు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద నాయుడు మాట్లాడుతూ దైవ కుమారుడు మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ సాటివారిపై ప్రేమ, సహనం, దాతృత్వం,త్యాగం తమ తమ జీవితం ద్వారా మానవాళి క్రీస్తు అందించిన మహోన్నత సందేశం అన్నారు. అదేవిధంగా మిగతా అన్ని వార్డులలో కూడా టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో చర్చిలకు వెళ్లి కేక్ కట్ చేసి పలువురు అందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు పణికుమార్, పురుషోత్తంగౌడ్, చీమల రామాంజి, టైలర్ గోపాల్, క్లస్టర్ రామాంజి హోటల్ సురేష్, జయరాముడు, జనార్దన్, ఉపేంద్రనాయుడు, పూజారి పోతలయ్య,కేతినేని రాజ,బొట్టుకిష్ట, పూలకుంట్లమహేశ్, తోటనారాయణస్వామి, బీరే శ్రీనివాసులు, బిల్లేశీన, అశోక్, పాల్గొన్నారు.

# రామగిరిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టిడిపి శ్రేణులు...**

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని చర్చిల్లో క్రిస్మస్ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ వెంకటాపురం చర్చ్ మరియు పేరూరు చెర్లోపల్లి, కొత్తపల్లి చర్చిలలో కన్వీనర్ సుధాకర్ ,టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న అన్ని చర్చిల్లో ఏసుప్రభు చల్లని దీవెనలు ఆశీస్సులు మీ అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ క్రైస్తవ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, అలాగే పరిటాల సునీత , పరిటాల శ్రీరామ్ పేర్లు మీదుగా 2024 లో విజయం సాధించాలని చర్చి పాస్టర్ ప్రార్థన చేయడం జరిగింది. చర్చల్లో వారు కేకులు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి పాస్టర్ కరుణాకర్, గంతి మర్రి పాస్టర్ బిన్నీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్బు, నాగరాజు, సురేష్, బూతు కన్వీనర్ ఓబుళపతి, శ్రీనివాసులు, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చిత్తరంజన్, వెంకటేశులు, మల్లికార్జున, ద్రోణాద్రి ,నరసింహులు, బడిగి నాగభూషణం, కోళ్ల రామమూర్తి, తాలూరి శీను, మారుతి ,కొత్తగేరి నరేంద్ర, కురుగొండ్ల నాగరాజు, వెంకటాపురం ముక్తేశ్వర, గంతి మర్రి బాలరాజు, నారాయణస్వామి, చెర్లోపల్లి రాజన్న, శివ,చంద్ర, కిరణ్ రెడ్డి ,ఆనంద్, రఘురాములు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఉంటే 'చంద్రన్న క్రిస్మస్ కానుక' అందేది

**-పేదవాడి పొట్టగొట్టిన రద్దుల ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం**
**-క్రిస్టియన్ సోదరసోదరీమణులు కు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు**
**-టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలోని కార్యాలయం నందు టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ పండగ పూట పేదలు కూడా సంతోషంగా ఉండాలి అనే ఆకాంక్ష తో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన, క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి కానుకలను రద్దు చేసి, పేదవాడి పొట్టగొట్టిన రద్దుల ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని సవితమ్మ ఎద్దేవా చేశారు. పండుగల సమయంలో కూడా పేదలకు సంతోషం లేకుండా చేస్తున్నారని పేదలంటే ప్రేమ అని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి పండుగల సందర్భంగా ఇచ్చే కానుకలు ఎందుకు రద్దు చేస్తారన్నారు. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుని ఏ విధంగా ఇబ్బందులు పెట్టాలని జగన్ ఆలోచన చేస్తారు కానీ ప్రజలకు మంచి చేద్దామని ఆలోచన మాత్రం చేయడం లేదన్నారు. పేద క్రిస్టియన్ లు క్రిస్మస్ పండుగను జరుపుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వం క్రిస్మస్ కానుకను ఇచ్చింది. అదే విదంగా జెరుసలేం వెళ్లే క్రిస్టియన్ సోదరులకు 50 వేల రూపాయలు ఇచ్చి క్రిస్టియన్ ల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు కృషి చేశాడు. కానీ క్రిస్టియన్ ద్రోహి జగన్ రెడ్డి అవన్నీ రద్దు చేసి క్రిస్టియన్ ల పొట్ట కొట్టాడని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, ఎర్రమంచి మాజీ సర్పంచ్ సోమశేఖర్ మాగే చెరువు సర్పంచ్ నరసింహులు మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, త్రివేంద్ర నాయుడు కొండారెడ్డి, బాబుల్ రెడ్డి ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, చిన్నపోతన్న, వాసుదేవరెడ్డి అంజినప్ప, గుట్టూరు శ్రీనివాసులు, శ్రీకాంత్, సానిపల్లి వెంకటేష్, గోవిందప్ప, సానిపల్లి ఆవుల అంజినప్ప వెంకటేష్, మద్దిలేటి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండగ సందర్భంగా రాప్తాడు గ్రామంలో చర్చి నందు ఫాదర్ సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం కన్వీనర్ పంపు కొండప్ప, దగ్గుపాటి శ్రీనివాసులు, సాకే జయరాముడు, తలారి శివ, జూటూరు రామకృష్ణ, చిడగొండ బీరన్న, గంగలకుంట కిష్ట, రవి, రాము ఇతరులు పాల్గొన్నారు.



# 27న ద్విచక్రవాహనాల బహిరంగ వేలం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ సెబ్ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన 10 ద్విచక్రవాహనాలను ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు శాఖా పరమైన చర్యల అనం తరం పుట్టపర్తి సెట్ సూపరిం టెండెంట్ పర్యవేక్షణలో ఈ నెల 27వ తేదీన అనగా బుధవారం ఉదయం 10.00 గంటలకు పెనుకొండ (సెబ్) స్టేషన్ ఆవరణము నందు బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి కలిగిన వారు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో పాటుగా నిర్ణయించిన రుసుమును ధరావతు చెల్లించి పాల్గోనాలని, ఇతర వివరాల కొరకు పెనుకొండ సెబ్ స్టేషన్ నందు సంప్రదించాలన్నారు.

# అరాచక పాలనకు చరమ గీతం పాడుదాం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనకు త్వరలో చమరగీతం పాడుదామని సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి పిలుపునిచ్చారు. ఆయన పట్టణంలోని చౌడేశ్వరి కాలనీతో పాటు పలు ప్రాంతాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు తిరుగుతు వైకాపా ప్రభుత్వం సాగిస్తున్న విధ్వంసక పాలన గురించి వివరించడం జరిగింది. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయనున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని పారద్రోలడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన జోశ్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సింగల్విండో ప్రసిడెంట్ ఉత్తమ్రెడ్డి, మైనార్టీ సెల్ యువ నాయకుడు ఉమర్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్రెడ్డి, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, వేణుగోపాల్, వెంకటరంగారెడ్డి, జయరాం, వెంకటరెడ్డి, నారాయణస్వామి, శ్రీనివాసులు, నాగేంద్ర, అజమతుల్లా, బొబ్బిలిరామ్మోహన్తో పాటు జనసేన నాయకులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సోమవారం వానవోలు తండా గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధికారులు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి వివిధ లబ్ధిదారులకు వివరణ ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులకు నేరుగా నిధులు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చంద్రప్ప, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు కృష్ణ నాయక్, మండల మహిళా మోర్చా అధ్యక్షులు రామాంజనమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## చేనేతల సమస్యల పరిష్కారానికి
# కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది

**- కర్ణాటక ఓబీసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నారాయణ శెట్టి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నేటి కాంగ్రెస్ పార్టీ చేనేతల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ కూడా కట్టుబడి ఉంటుందని, ధర్మవరం నియోజకవర్గంలో రంగన్న అశ్వత్థ నారాయణకు చేనేత సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందని, ఇటువంటి వ్యక్తిని ప్రజలు వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కర్ణాటక రాష్ట్రం ఓబీసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వి.నారాయణ శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా వారు సోమవారం ధర్మవరం చేరుకొని మర్యాదపూర్వకంగా రంగన్న అశ్వత్త నారాయణ కలిసి నియోజకవర్గ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని, అందుకే కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో ఎనలేని భారీ మెజారిటీ సాధించి, అధికారంలోకి ప్రజలు స్వాగతించడం జరిగిందని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా వచ్చే ఎన్నికల్లో తప్పక కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని వారు తెలిపారు. రాష్ట్ర చేనేత అధ్యక్షుడిగా రంగన్న అశ్వత్థ నారాయణ్ను నియమించడం సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. అనంతరం రంగనా అశ్వత్థ నారాయణ శక్తిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాకే మద్దతు ఇవ్వండి : ఎమ్మెల్యే తిప్పేస్వామి

**మడకశిర మేజర్ న్యూస్ :** మీరందరూ నాకే మద్దతు ఇవ్వండి అంటూ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పార్టీకి చెందిన తన అనుయులైన కార్యకర్తలు , నేతలతో తన మనో భావాన్ని వ్యక్తం చేసారు. సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భం గా ఆయన మాట్లాడుతూ పార్టీకి అభ్యర్థి అనేవాడు డబ్బు,పరపతి ,కార్యకర్తలను గుర్తించే గలిగేవాడు, కావాలి తప్ప మరొకరు వస్తే ఇబ్బంది ఏర్పడుతుందని పరోక్షంగా నన్ను కాదని అధిష్టానం వేరే వారికిఇస్తేకష్టంగా ఉంటుందన్న సంకేతాలు కార్యకర్తల ముందుం చారు. అధిష్టానం సైతం అన్ని కోణాల్లో పరిశీలిస్తుందన్నారు. ముఖ్యం గా సమావేశం ఏర్పాటు చేయడం ఏమిటంటే తెలుగుదేశం పార్టీలో వేగంగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొనడం చూస్తే కార్యకర్తలు ఆశ్చర్యానికి గురయ్యారు. టిడిపిలో జరుగుతున్న రాజకీయ పరిణా మాలపై స్పష్టమైన సంకేతాలు అందించాల్సి ఉండగా అభివృద్ధి జరుగు తుందని పేర్కొనడం ఓ రకంగా వైసిపి బలహీన పడిందని అర్థమా అంటూ కార్యకర్తలు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది .మరోవైపు ఇంత కాలం అసమ్మెతి నేతలు తన విజయానికి సహకరించలేదని నోరు విప్పని ఎమ్మెల్యే తాజాగా అసహ్మతి నేతలపై గళం విప్పారు .



అసమ్మతి నేతలు టిడిపి నేతలతో కుమ్మక్కయ్యారు అంటూ పేర్కొనడం కూడా విశేషమే.ఎన్నికలకు సమయం ఒకటిన్నర నెల మాత్రమే ఉందని కళ్ళు మూసుకుంటే ఇబ్బంది ఏర్పడుతుందని కార్యకర్తలని అందరినీ మొబలైస్ చేయడం కోసం అత్యవసర సమావేశం నిర్వహించానని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎంపీపీ భర్త కవితా సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఎవరు కూడా ఎంపీపీ పదవిని బోయ కులస్తులకు ఇవ్వలేదని ఆయన అన్నారు. రఘువీరారెడ్డి సైతం బోయలకు పదవి ఇవ్వలేదని టిడిపికి అండగా ఉంటున్న బోయలకు టిడిపి ప్రభుత్వంలోనూ న్యాయం జరగలేదని .అయితే ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట ఇచ్చి ఎంపీపీ చేశాడని పేర్కొన్నారు .

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

మడకశిర మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు తొలి జాతీయ అధ్యక్షులు ప్రజా సుపరిపా లన అందించిన మహా నాయకుడు భారతరత్న భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జన్మ దిన వేడుకలను కిసాన్ మోర్చా రాయ లసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు.



మడకశిర పట్టణంలోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో సోమవారం వాజీపేయి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు వాజీపేయి భారతదేశానికి మంచి సంస్కరణలు తెచ్చారని కొనియాడారు. భారతరత్న అవార్డు గ్రహీత పోక్రన్లో అణుబాంబు పేలిచ్చి ఇతరదేశాలకు భారత శక్తినిచాటిన గొప్ప నాయకుడని కొని యాడారు.భారత దేశంలో ఉన్న హైవే లను 6 లైన్ల 4 లైన్గ్ గా స్వర్ణచతుర్భుజిగా అభివృద్ధి చేసిన ప్రధానిగా అటల్ బిహారి వాజ్పేయి చిరస్థాయి గెలిచారని పేర్కొన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని అలాంటి రైతులకుమొట్టమొదటిసారిగా బ్యాంకులలో క్రాప్ లోన్ రైతులకు ఇచ్చినమహనీయు డని అభివర్ణించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కేఆర్వి గుప్తా , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగే గౌడ్ , మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి ,మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు , పట్టణ ఉపాధ్యక్షులు బాను దాస్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప ,ఉపాధ్యక్షులు శివరాం రెడ్డి ,కే సి విరుపాక్షి , వికల్ప ,నరసింహప్ప , నారాయణప్ప , శ్రీధర్ రెడ్డి , రామచంద్ర గౌడ్, వీరభద్ర , రమేష్ , తిప్పన్న పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో సామకోటి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో ఉన్నటువంటి హెూలీ చర్చ్ నందు క్రిస్మస్ పండుగ పర్వదిన సందర్భంగా చర్చ్ పాస్టర్ ఆహ్వాన మేరకు ప్రార్థనల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు



దేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఈ సందర్భంగా సోమవారం నాడు పత్రిక ముఖంగా ఆయన మాట్లాడుతూ.ప్రేమ భావాన్ని,సేవా తత్పరతను బోధించిన క్రీస్తు జన్మదినం నేడు యావత్ మానవ జాతికి సంతోషకరమైన రోజు క్రిస్మస్ రోజున ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ...క్రైస్తవ సోదర,సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రాబోయే 2024 ఎలక్షన్లలో బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేసినటువంటి మహెూన్నతమైన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రి కావాలని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేయించి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఏసుప్రభుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రమణా,రైతు సంఘం కార్యదర్శి సామకోటి ఈశ్వరయ్య,గంగాధర్,చెన్న కృష్ణ,హరి,రమేష్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కదిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో 2024 వ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎస్కేయూ పాలక మండలి సభ్యులు కొమ్ము విజయభాస్కర్ ఆధ్వర్యంలో కదిరి పట్టణంలో సోమవారం ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ పీఎస్సీ సభ్యులు డాక్ట ర్ జి వి సుధాకర్ రెడ్డి, ఎస్కేయూ రిజిస్టర్ లక్ష్మయ్య, న్యాయ వాది సి.వి కృష్ణమూర్తి, కదిరి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మోక హ రిమోహన్ ఇతర ప్రము ఖులు పాల్గొన్నారు. అనంతరం కొమ్ము విజయ భాస్కర్ మాట్లాడుతూ నేడు మానవాళికి మంచి రోజు ఏసుప్రభు తన సూక్తులతో ప్రపంచం లోని మానవులకు మేలు చేశారని కొని యాడారు. అంతటి మంచి రోజున భారత దేశంలో యుగ పురు షుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో క్యాలెండర్ ను రూపొం దించి ఆవిష్కరించడం జరిగింది అన్నారు. నేడు ఏకైక సాధికారత సాధించామంటే అందు లో ముందున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీల ప్రగతికి ముఖ్యమంత్రి రెడ్డి కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి కి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అగళి మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని అగళి న్యూ కోవినెంట్ చర్చిలో క్రిస్మస్ పర్వది నాన్ని పురస్కరించుకొని పండుగ వేడుకలను చర్చ్ ఫాదర్ ప్రతిభ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రతిభ మాట్లాడుతూ మొదట అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజే



శారు. ఏసుక్రీస్తు పుట్టినరోజును క్రిస్మస్ పర్వదినం అన్నారు. నమ్ముకున్న అందరికీ వారి ఇంట సుఖశాంతులు వెల్లివిరియాలని అన్నారు. ఏ మతమైనా విశ్వశాంతినే కోరుతుందన్నారు. అదేవిధంగా శాంతియుత సహజీవనమే క్రిస్మస్ యొక్క సందేశం కాగా సకల జనులు కలిసిమెలిసి ఉండాలన్నదే క్రీస్తు బోధనలని అవి మానవాళికి ఆచరణీయమన్నారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం పేదలకు వితంతు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పాల్గొన్న వారందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కుక్కల దాడిలో 13 గొర్రెలు మృతి

### – గొర్రెల రైతుకు కందికుంట సాయం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన మస్తానప్ప అనే రైతుకు చెందిన 13 గొర్రెలు కుక్కలు దాడిలో మృతి చెంద గా గొర్రెలతో జీవ నోపాధి పొందుతున్న రైతు కన్నీరుము న్నీరు గా విలపించారు. ఆదివారం రెడ్డివారిపల్లి గ్రామానికి జండా ఆవి ష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి తెదేపా ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సోమవారం రూ 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా.. ఆ మొ త్తాన్ని తెదేపా సీని యర్ నాయకులు దేశా య్ జయచం ద్రారెడ్డి, దేశాయ్ హరినాథ రెడ్డి ప్రధాన కార్య దర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్ లు రైతుకు అందజే శారు. గొర్రెలు మృతి చెంది ఇబ్బందులు పడుతున్న రైతు మస్తా నప్ప కుటుంబం సా యం అందించిన కంది కుంటకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు వేమనా రాయణ, మునెప్ప, రామప్ప,కాలనీ యన్ వెంకటరమణ, దళిత నాయకులు నల్లప్ప, రవణప్ప,శ్రీనివాసులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

అమడగూరు, మేజర్ న్యూస్ :
రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను ప్రోత్స హించేందుకు ఆడ దాం.. ఆంధ్ర క్రీడా పోటీ లకు శ్రీకారం చుట్టిందని ఈ ఓ ఆర్ డి నసీమా పేర్కొ న్నారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ ఆడదాం ఆంధ్ర క్రీడ పోటీలు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిం దని మండలంలోని అన్ని గ్రామ సచివాల యాలలో నేటి నుంచి ( మంగళవారం) క్రీడా పోటీలు ఎంతో అట్ట హాసంగా ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 2300 మంది క్రీడాకారులు రిజిస్టర్లు నమోదు చేసుకున్నా రని ఆయా సచివాల యాల్లో ఆరు రోజులు పాటు, మండల స్థాయి లో పది రోజులపాటు క్రీడ పోటీలు జరుగు తాయన్నారు. క్రీడా పోటీలైన క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, తదితర క్రీడలకు సంబంధించిన పోటీలు ఆయా గ్రామ సచివాలయాలలో ఉదయం 9 గంటలకు మండల స్థాయి అధికారులచే ఆడు దాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తున్న ట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

నల్లమాడ, మేజర్ న్యూస్ : క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్ వేడు కలను సోమ వారం నల్లమాడలో పలు చర్చలలో ఆయా పాస్టర్ల ఆధ్వ ర్యంలో ఘనంగా



నిర్వహించారు. బిలీవర్స్ చర్చి పాస్టర్ సుధాకర్ ఆధ్వ ర్యంలో ప్రత్యేకంగా పూజల నిర్వహించి, ఏసుప్రభు సందేశాలను వినిపించి అందరూ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగానే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పలు చర్చలలో పాల్గొని క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రితోపాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ బౌలర్‌కు అభినందన..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఆర్డీటీ, జిల్లా క్రికెట్ సం ఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత ప్రీమియర్ లీగ్ పోటీల లో కదిరి జట్టు బౌలర్ నందకిషోర్ మొత్తం 33 వికెట్లు తీసి విశేషం గా రాణించి టోర్నీ లో అత్యధిక వికెట్లు తీయడం తో కోచింగ్ క్యాంపు క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు. టోర్నీ మొత్తం నిలక డగా రాణించారు. కార్యక్రమం లో నందకిషోర్ కి 1500 నగదు (షూ నిమి త్తం ), అలాగే ఇదే పోటీలలో రాణించి అండర్ 14 జిల్లా జట్టు కు ఎంపిక అయిన సంతోష్ కి క్రీడా దుస్తు లు కోచింగ్ క్యాంపు తరపున కోచ్ నజీర్ అందచేశారు. కార్య క్రమంలో సాధన పాఠశాల హెడ్ మాస్టర్ సాదిక్, మనోహర్, నాగరాజు, నరసింహ మూర్తి, విజయ్ రెడ్డి పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్ప స్వామి రథోత్సవం

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానంలో 11వ వార్షికోత్సవ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో వినాయకస్వామి, సుబ్రహ్మణ్యంస్వామి వారికీ అర్చనలు, అలాగే మణికంఠ స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి అభిషేకం పూజలు ఆలయ నిర్మాణ సంక ల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డు ఆధ్వర్యంలో నిర్వ హించారు. అనంతరం వివిధ పుష్పలతో అలంకరణ చేసిన 20 అడుగుల మోకుతో లాగే రథంలో శ్రీ అయ్య ప్పస్వామి వారి పంచ లోహ విగ్రహం కొలువు తీర్చి వడ్డివారి పల్లి, వైఎస్ఆర్ సర్కిల్, మీసేవ కేంద్రం, అంబే ద్కర్ సర్కిల్,బస్టాండ్ మీదుగా పోలీసుస్టేషన్ వరకు వేల మంది భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మ రణతో భక్తుల దర్శ నార్థం పురావీధుల గుండా ఊరేంగింపు ఉత్సవం నిర్వహించి అయ్యప్ప ఆలయం ఆవరణలో దాదాపుగా 3వేల మందికి అన్న దానం సౌకర్యం కల్పించినట్లు అయన తెలిపారు. ఆర్డిఓ పట్టు వస్త్రాలు సమర్పణ మండల కేంద్రంలోని ఎం.కొత్తపల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయంలో 11వ వార్షికోత్సవ బ్రహ్మ రథోత్సవం సందర్భంగా సోమ వారం పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ మండల కేంద్రానికి విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు ఉభయ దారులు సమర్పించి పూజలో పాల్గొని స్వామివారిని దర్శించు కొన్నారు. మండలంలో శ్రీమణికంఠస్వామివారికీ ఎక్కడలేని భారీ రథోత్సవం, నవరాత్రి ఉత్సవాలు నిర్వహిం చడం శుభపరిణా మని, శ్రీ అయ్యప్ప స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం కలిపించిన ఆలయ నిర్మాణ సంక ల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డుకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ నిర్మాణ సంకల్పకులు



పచ్చార్ల ఆంజనే యులు నాయుడు మాట్లాడుతూ.... ప్రతి యేటా అయ్యప్ప స్వామి వారికి జిల్లా రెవిన్యూ ఉన్నత అధికా రుల ద్వారా అయ్యప్పస్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదా యం కొనసాగు తోందన్నారు. నవరాత్రి ఉత్సవాలు, అయ్యప్ప బ్రహ్మరథో త్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ బి. మల్లికార్జు నరెడ్డికి, మండల భక్తు లకు అయన కృతజ్ఞ తలు తెలిపారు.ట్రాఫిక్ సమస్య కలగకుండా ఎస్ఐ బి.మల్లికార్జున రెడ్డి, ఏఎస్ఐ కిషోర్ రెడ్డి పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోగా, అతి భారీ రథోత్సవం సందర్భంగా ఉదయం 6గంటల నుండి మధ్యా హ్నం 12:30 వరకు అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

## టిడిపి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకల ను క్రైస్తవ సోదరులు సోమ వారం ఘనంగా జరుపుకు న్నారు. టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని పలు చర్చిలకు కేకులను పంపించారు. ఈ సందర్భం గా ఆత్మకూరు మండలం లోని స్థానిక చర్చికి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు టిడిపి నాయకులు క్రైస్తవలు తో మమేకమై కేకును చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి క్రైస్తవలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుపుటీ నారాయణస్వామి, రాష్ట్ర బీసీ సెల్లు అధికార ప్రతినిధి వల్లెపు నాగేంద్ర, యూనిట్ ఇంఛార్జి వెంకటనారాయణ, బీసీ సెల్ కార్యదర్శి రాజా రమేష్, ఆత్మకూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య, తెలుగు యువత అధ్యక్షుడు అంకె ఆనంద్, లక్ష్మీదేవి, చెన్నమ్మ, చికెన్ వల్లి కందుల ఓబుళపతి, బాబావాలి, హనుమంతు, జగదీష్ పోతన్న, క్రరీ ఆవుల పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కదిరి మేజర్ న్యూస్: పట్టణంలో ని అమిన్ నగర్ ఉన్న పత్మాస్ ప్రార్ధన మందిరము లో పాస్టర్, జాషువా జాబేజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వందలమంది భక్తులు పాల్గొని క్రీస్తుని ఆరాధించారు హైదరాబాద్ నుండి వచ్చిన బ్రదర్ హెరాల్డ్ ప్రత్యేక వాక్య సందేశం ఇచ్చారు. అనంతరం క్రీస్తు యేసు రక్షణ సువార్త ను పట్టణ పురవిధులలో ప్రకటించారు.

## రాత్రికి రాత్రే 3 దుకాణాల్లో వరుస చోరీలు

మడకశిర మేజర్ న్యూస్ : ఒకే రోజు ఏకంగా రాత్రికి రాత్రే గుర్తుతెలియని చోరులు వరుసగా మూడు దుకాణాల్లోకి చొరబడి అందిన కాటికి దోచుకు వెళ్ళి స్థానిక పోలీసులకు సవాల్ విసిరారు .ప్రదానంగాపట్టణంలోని మారుతి నగర్ లో ప్రధాన రహదారి పక్కనే ఉంటున్న 3 విద్యుత్ ఉపకరణ విక్రయాల దుకాణాల్లో చొరబడి దొంగలు హల్ చల్ చేసారు. దుకాణాల్లో అందిన కాటికి నగదు దోచు కెల్లిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది . పగటి పూట వ్యాపారం పేరిట పట్టణం అంతా కలయ తిరగడం తాళంవేసి ఉన్నషాపులను, ఇళ్లను మాత్రమే టార్గెట్ చేసుకొని దొరల్లా దొంగలు చొరబడి దర్జాగా దొంగతనాలు చేసుకు పోతున్నారు. దీంతో ఇళ్లకు , దుకాణాలకు తాళం వేసి అత్యవసరం మేర ఊ ళ్ళు వెళ్ళలాంటేనే పట్టణ వాసులు బెంబేలెత్తిపోతున్నారు . కాగా ఆదివారం రాత్రి జరిగిన చోరీ విషయంలో దొంగల దొంగతనం చేస్తున్న సమయంలో రికార్డు అయిన వీడియోలు సి.సి.పుటేజి ద్వార వెలుగులోకి వచ్చింది . ముఖ్యంగా పోలీసులు ముమ్మరంగా గస్తిలు నిర్వహించక లేక పోవడం మూలానే దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.



## ఎస్సైగా ఎంపికైన లహరికి సన్మానం

### - జిల్లా గాండ్ల సంఘ నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మధ్యతరగతి కుటుం బంలో జన్మించి తన అకుంఠిత దీక్షతో మొదటి ప్రయత్నం లోనే ఎస్ఐగా ఎంపి కైన లహరి ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచిందంటూ సోమ వారం జిల్లా గాండ్ల సంఘం నాయకులు ఆమెను ఘనంగా సత్కరించారు. చదు వు ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకొనగలరని ఆమె నిరూపించింద న్నారు. ఆమె లక్ష్యసాధనకు సహకరించిన ఆమె తల్లిదండ్రులు గురు ప్రసాద్, నాగరత్న ములు అభినందలు తెలిపారు. భవిష్య త్తులో లహరి తన విధుల ద్వారా ప్రజల కు, సమాజానికి సేవలందించి మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గాండ్ల సంఘం నాయకులు చింతకుంట రామ య్య, లక్ష్మీ నరసయ్య, పార్నపల్లి రవి, రామాం జనేయులు , గాండ్ల సంఘం ముదిగుబ్బ అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేయండి

అగళి మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వైయస్సార్ పార్టీ శ్రేణులకు సూచించారు. సోమవారం శ్రీ శని మహాత్ముని దేవాలయం వద్ద పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ నేడు మంగళవారం నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మన పార్టీ నాయకులు ముందుండి జరిపించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తొలుత సచివాలయం పరిధిలో కో కో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర పోటీలను అగళి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నారని ఇదివరకే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న క్రీడాకారులు పోటీలో పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి సచివాలయానికి ఇదివరకే స్పోర్ట్స్ మెటీరియల్ ను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రైజ్ మనీ బహుమతి అందజేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు.



# ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు చర్చిలలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా ఎర్రగుంటలోని హెూలీ లైట్ చర్చ్ లో ఫాస్టర్ రమేష్ బాబు, కాయగూరల మార్కెట్ వీధిలోని ఎస్ ఐ యు చర్చిలోని పాస్టర్ డానియల్, లక్ష్మీ నగర్ లోని బేతేలు బాప్టిస్ట్ చర్చ్ లో పాస్టర్ సుందర్ సింగ్, రైల్వే స్టేషన్ లోని ఆర్సిఎం చర్చ్ లో పాస్టర్ పసల జోసెఫ్, దుర్గా నగర్ లోని ఎల్ఈఎఫ్ చర్చిలోని మేషక్ పాస్టర్ ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా క్రైస్తవ సోదరీ సోదరుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలో కేకులు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు. తదుపరి పాస్టర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని క్రైస్తవ సోదరుల ఇండ్ల యందు ఏసుక్రీస్తు యొక్క జీవితకతను వారు వివరించారు. తదుపరి తేనీరు విందును కూడా వారు పంపిణీ చేశారు. అనంతరం చర్చలలో ఏసుక్రీస్తు పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. తదుపరి చర్చిల పాస్టర్లు మాట్లాడుతూ యేసు జన్మించిన ఈ దినమును అందరూ పవిత్రంగా జరుపుకుంటారని, నూతన వస్త్రాలు ధరించి పండుగ విశిష్టత గూర్చి మరింత తెలుసుకుంటారని తెలిపారు. క్రీస్తు పుట్టుక సర్వ సృష్టికి పర్వదినమని మనుజ కుమారుడిగా ఆ దేవాది దేవుడే ఈ భూతలం పైకి అరుదించిన అపురూప కట్టమని వారు తెలిపారు. సర్వ మానవాళికి రక్షణ సౌభాగ్యం, ప్రతి ఒక్కరి కి దేవుడు అందించిన శు భదినం ఈ క్రిస్మస్ దినమని తెలిపారు. క్రిస్మస్ ఈ లోకానికి ఎన్నో శుభములు సమకూర్చిందని, చీకటితో నిండిన హృదయాలను వెలుగుతో నింపిందని తెలిపారు. పాప కూపములోకి దిగి పోకుండా నరుల ప్రాణము విమోచించేందుకు దేవుడు సలిపిన గొప్ప యాగమే ఈ క్రిస్మస్ అని తెలిపారు. క్రిస్మస్ పండుగ అనేది భూలోకం మరచిపోయిన వేల అని తెలిపారు. క్రిస్మస్ ప్రతి హృదయములోనూ ఆనందమును నింపుతుందని తెలిపారు. లోక రక్షకుడిగా ఏసుక్రీస్తు అవతరించిన తరుణమని, వెలుగు రక్షణ ఎలా సంగమమని, భక్తులు మరణములో నుండి నా ప్రాణమును తప్పించావని, చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారని తెలిపారు. ఏసు జననముతో లోక రక్షకుడిని చూసి మురిసిపోవడం జరిగిందని తెలిపారు. అంధకారమైన ప్రతి హృదయం వెలుగుతో ప్రకాశించడమే ఈ పర్వదినాన క్రీస్తు మనందరి నుంచి కోరుకునేది అని తెలిపారు. క్రీస్తు వెలుగులోనున్న ప్రకారం మనం వెలుగులో నడిస్తే, అన్యోన్య సహవాసము గలవారముగా ఈ భూమిపైన జీవించగలమని తెలిపారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో వందలాదిమంది క్రైస్తవ సోదరులు పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు చేసి, క్రిస్మస్ పండుగను ఎంతో వైభవోపేతంగా జరుపుకున్నారు.

# అంగన్వాడీల నిరసన ర్యాలీకి మద్దతు తెలిపిన బికె పార్థసారథి




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు 14వ రోజు నిరసన కార్యక్రమం చేపట్టగా వీరికి సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె పార్థసారథి మద్దతు తెలిపారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని నిధి లేని పరిస్థితుల్లో అంగన్వాడి కార్మికులు నిర్వహిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అందరికీ బటన్ నొక్కడం తప్ప అంగన్వాడీ గుండు సున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సింగల్విండో ప్రసిడెంట్ ఉత్తమ్రెడ్డి, మైనార్టీ సెల్ యువ నాయకుడు ఉమర్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్రెడ్డి, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, వేణుగోపాల్, వెంకటరంగారెడ్డి, జయరాం, వెంకటరెడ్డి, నారాయణస్వామి, శ్రీనివాసులు, నాగేంద్ర, అజమతుల్లా, బొబ్బిలిరామ్మోహన్తో పాటు జనసేన నాయకులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం

**-ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత 14 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, న్యాయమైన కోరికల కోసం అంగడి బాడీలు సమ్మె చేయటంలో న్యాయం ఉందని తెలుపుతూ, 14వ రోజు చేస్తున్న ఈ దీక్షలకు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. జే. వి. రమణ తమ మద్దతుతో కూడిన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల, హెల్పర్ల, వర్కర్స్ కు ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చిన నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి తెలంగాణ ప్రభుత్వము కంటే వెయ్యి రూపాయలు అదనంగా మా ప్రభుత్వమే ఇస్తుందని వాగ్దానం చేసి పదవీకాలం పూర్తి కావస్తున్న వారికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోనందుకు అంగన్ వాడిలా సమ్మె చేస్తున్న సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చొరవ చూపలేకపోవడం దారుణం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయలేదని, గ్రాజువిటీ అమలు చేయలేదని కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలకు నిర్వహణకు కేటాయించిన బడ్జెట్లో పూర్తిగా కోత విధిస్తున్నదని వారు మండిపడ్డారు. అంగన్వాడీల సమస్య పరిష్కరించేంతవరకు తమ రైతు సంఘం ప్రతి ఉద్యమంలోనూ ప్రత్యక్షంగా, పరోక్షంగా తప్పక సహకార అందిస్తామని వారు తెలిపారు.



# తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**-సివివి నగర్లో బోర్ వెల్ సిస్టం ఏర్పాటుకు భూమి పూజ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మేజర్ పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ బోర్ వెల్ సిస్టం ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు తెలిపారు. పట్టణంలోని స్థానిక సివివి నగర్ లో సోమవారం ఎఫ్ ఎఫ్ సి పంచాయతీ నిధులతో బోర్వెల్ సిస్టం ఏర్పాటుకు భూమి పూజలు నిర్వహించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే పట్టణంలో 80కు పైగా సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి పరిష్కారమే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపడతామని బసవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, స్థానిక ఎంపీటీసీ కురుబ లక్ష్మీదేవి, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కొడికి గోవిందు, అంగదాల అంజి, జోగి బీమా, జయ రాములు, పచ్చి రవి, చిన్న బీమా తదితరులు పాల్గొన్నారు. పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న పాల్గొన్నారు.

# నేడు ఉరవకొండలో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్

**- పంచాయతీ కార్యదర్శి ఏ గౌస్ సాహెబ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శి ఏ. గౌసు సాహెబ్ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి విలేకరులతో మాట్లాడారు. నేడు ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర గవర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9.30 గంటలకు గవర్నమెంట్ ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ఐదు సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్లు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ కు ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, జడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ వన్నప్ప, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ ను జయప్రదం చేయాలని పంచాయతీ కార్యదర్శి ఏ. గౌస్ సాహెబ్ కోరారు.

# గాండ్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గాండ్ల తెలికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమా న్ని నల్లమాడలో ఆ సంఘం ఉమ్మడి జిల్లా లా హడాక్ కమిటీ అధ్యక్షులు చింతకుంట రామయ్య, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ చెన్నంపల్లి లక్ష్మీ నరసింహ తదితరుల ఆధ్వర్యంలో క్యాలెం డర్ ఆవిష్కరణ కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో గాండ్ల సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుం దన్నారు. ఆ కోవలోనే నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉమ్మడి జిల్లాల్లో అనంతపురం సత్య సాయి జిల్లాలో గాండ్ల సంఘం కుటుం బ సభ్యులకు ప్రతి ఇంటికి క్యాలెండర్ చేర్చాలన్న సదుద్దేశం తో సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగు లప్ప, పార్నపల్లి రవి, రామాంజనేయులు, రమణప్ప, శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మద్దతుగా నేడు వామపక్షాలు ధర్నా

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం కలెక్టరేట్ ముందు వామపక్ష పార్టీలు ధర్నా చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈఎస్ వెంకటేష్ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సిపిఎం సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. గత 13 రోజులుగా అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. మహిళలు అని కూడా చూడకుండా ముఖ్యమంత్రి జగన్ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. మహిళల పట్ల గౌరవం ఇవ్వడం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. అంగన్వాడీలకు ప్రజా సంఘాలతో పాటు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 14వ రోజుకు చేరిన అంగన్వాడి సమ్మె

కదిరి, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు చేప ట్టిన సమ్మె సోమవా రంతో 14 రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం లోనే క్రిస్మస్ పండగ సందర్భంగా కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, సిఐటి యు నాయకులు మాట్లాడుతూ అంగ న్వాడి పట్ల ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచా లన్నారు. సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం గ్రా డ్యూటీ అమలు చే యాలని, మినీ సెంటర్ల ను చేసి అప్గ్రేడ్ చేసి మెయిన్ సెంట్రల్ గా మార్చి లని, రిటైర్ అయిన అంగన్వా డీలకు పెన్షన్ ఇవ్వా లని కోరారు. అంగ న్వాడీల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదా సీనంగా వ్యవహా రించడం న్యాయం కాదన్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభు త్వం జీతాలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి యూనియన్ నాయకురాలు మాబు న్నీసా ,చంద్రకళ, లక్ష్మీదేవి, సుశీల, రామ లక్ష్మమ్మ, శారద, సిఐటి నాయకులు జి ఎల్ నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వికలాంగుడు కలగళ్ల ముత్యాలప్ప కుమార్తె హేమవతి మండల ,జిల్లా ,రాష్ట్ర స్థాయిల కబాడి పోటీలలో చాలా చురుకుగా పాల్గొని విద్యార్థిని తన ప్రతిభను కనపరుస్తూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికయింది. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయి రాజస్థాన్ కు వెళుతున్న విద్యార్థిని హేమలత తండ్రి వికలాంగుడు కలగళ్ల ముత్యాలప్పకు వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఆదివారం ఆర్థిక సాయం అందించారు. ఆయనతోపాటు నాయకులు సన్న వెంకటేశులు, సిద్ధప్ప ,జగన్నాథ్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలే నెరవేర్చమంటున్నాము..

### – వ్యకాసం రాష్ట్ర ఉపధ్యక్షులు నాగరాణి

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు కోరింది గొంతెమ్మ కోర్కెలు కాదని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భం గా ఇచ్చిన హామీలనే నెరవేర్చమని అడుగుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపధ్యక్షురాలు నాగరాణి అన్నారు. అమ్మ తర్వత అమ్మలాంటి వారు అంగన్వాడీలు అని భావి భారత పౌరులను బలంగా ఆరోగ్యవంతంగా విజ్ఞానులుగా రూపుదిద్దే ప్రప్రథమ ఘట్టం అంగన్వాడీనే అని అన్నారు. అయితే పాదయాత్ర సందర్బంగా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైంది. మహిళలు తమ హక్కుల సాదన కోసం రోడ్డుపైకి వచ్చి 14రోజులు కావస్తున్నా ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడం దారుణం అన్నారు. 13వ రోజున స్వంతంత్రంగా గ్రామాల్లో అంగన్వాడిలకు మద్దతుగా కొవ్వుత్తుల ప్రదర్శన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం అంగన్వాడిలకు మద్దతుగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడిలకు 26 వేలు వేతనం ఇవ్వాలని పీఎఫ్, ఈ ఎస్సై సౌకర్యం కల్పించాలని యాప్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చర్చిలో ప్రార్థనలు : 14వ రోజు సమ్మెలో భాగంగా అంగన్వాడీలు ప్రత్యేకంగా నిరసన తెలియజేశారు. ముఖ్యమంత్రికి మంచి బుద్ధిని ప్రసాదించి తమ న్యాయమైన కోర్కెలు తీర్చేలా ఆశీర్వదించాలని కోరుతూ చిలమత్తూరు మండల కేంద్రంలోని చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కార్యదర్శి పెద్దన్న, పాల్గొన్న యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల కమిటి శ్రీనివాసులు అంగన్వాడి యూనియన్ యూనియన్ నాయకులు శోభరాణి, పద్మావతి, వనజ, సునిత, పుణ్య వతి, తోలసి, సిఐటీయు మండల అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, కోషాదికారి రామచంద్ర, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి చందు, పాల్గొన్నారు.



## రేమా చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కళాకారుల కాలనీలో పాస్టర్ మనషే ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా బాల బాలికలు వేసిన నాటికలు, గేయాలు ఎంతో అలరించాయి. చర్చి పాస్టర్ మనసే క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటుమర్ది ఓబులేసు హాజరై క్రిస్మస్ పండగలను క్రైస్తవ సోదరులందరూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని, ఏసుప్రభు ఎల్లప్పుడూ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఎం నాగరాజు, సంఘ పెద్దలు నరసింహులు అబ్రహాము, ఝాన్సీ, కోమల వచ్చిన భక్తులందరికీ వచ్చిన భక్తులందరికీ భోజనాలు దాదాపు ఒక 200 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవలు పాల్గొన్నారు.



# కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం

### – పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### – ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న యువనేత వై ప్రణయ్ రెడ్డి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకమని, మానవాళికి శాంతి, సామరస్యం, సోదర భావం సందేశాలను మహనీయులు క్రీస్తు ఇచ్చారని, వాటిని మన జీవితాల్లో పాటించాలని యువనేత వై. ప్రణయ్ రెడ్డి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. పట్టణంలోని సి ఎస్ ఐ చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు హాజరైన వై. ప్రణయ్ రెడ్డి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు క్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. అనంతరం యువనేత ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ని మండల కేంద్రాలు, గ్రామాల్లో చర్చిల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ బాబు, ఏసీ ఎర్రి స్వామి, భాస్కర్, జడ్పిటిసి పార్వతమ్మ,



ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, ఉప సర్పంచ్ వన్నప్ప, కార్పొరేషన్ డైరెక్టర్ కొడికి గోవిందు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రి స్వామి, పార్టీ సమన్వయకర్త ఓబన్న, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, డి. వన్నూరు సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో కొనసాగుతున్న అంగన్వాడీలో సమ్మె

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ఈ నెల 12 నుంచి కేంద్రాలను మూసేసి తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12 నుంచి కేంద్రాలను చేసి రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె. ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు, ఆయాలు ఉరవకొండలో చేపట్టిన సమ్మె సోమవారంతో 14వ రోజుకు చేరింది. శిబిరంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా అంగన్వాడీలు కేకు కోసి తమ నిరసన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ఉద్యోగులను నిర్లక్ష్యం చేసినట్టే ప్రభుత్వం అంగన్వాడీలను కూడా పట్టించుకోవడంలేదని, వచ్చే ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. సత్యసాయి గ్రామీణ తాగునీటి సరఫరా కార్మిక సంఘం ప్రతినిధులు కిలారి బాలకృష్ణ,



బొజ్జప్ప, హేమావలి అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, జ్యోతి, లలిత, హేమావతి, జయమ్మ, శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్పేయి జయంతి వేడుకలు




కదిరి, మేజర్న్యూస్ : భారత ఉత్తమ పార్లమెంటేరియన్, భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలను సోమవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అటల్ చిత్రపటం ఏర్పాటు చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి జీవిత చరిత్రను నాయకలు నెమరువేసుకొ న్నారు. కార్యక్రమంలో నాయకులు తలుపుల గంగాధర్, డీఎల్ ఆంజినేయులు, సేవాభారతి సీనియర్ నాయకులు శరత్కుమార్రెడ్డి, వెంకటేష్, ఆనంద్, మైనుద్దీన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత రెడ్ డ్రాప్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమల సహకారం చలి తీవ్రంగా ఉండటంతో రోడ్ సైడ్ ఉన్న నిరాశ్రేయులకు సోమవారం తెల్లవారుజామున దుప్పట్లు పంపిణీ చేశారు. సభ్యులు మాట్లాడుతూ చలికాలం కావడంతో యాచకులు, నిరాశ్రయులు ఎంతోమంది రోడ్డుపైన దుప్పట్లు లేక ఇబ్బంది పడుతున్నారని గమనించి తమ వంతు సేవా దృక్పథంతో దుప్పట్లు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సర్దార్, రాజు, ఆనంద్, శేఖర్, మహమ్మద్, ఎమ్మెస్. రాజు,ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అనంతపురం సిటీ మేజర్ న్యూస్: నగరంలోని జీసస్ నగర్ లోని ఈసీఐ చర్చిలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల ,బాలికలు ఏసుక్రీస్తు సంబంధించిన నాటికలు ప్రదర్శించారు. అనంతరం పాస్టర్ డేవిడ్ దేవకుమార్ క్రిస్మస్ సందర్భంగా యేసు సందేశాన్ని , ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం క్రైస్తవలు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## అంగన్వాడీ సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి : సిఐటీయు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 14వ రోజు సోమవారం అంగన్వాడి కార్యకర్తలు క్రిస్మస్ వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి మంచి బుద్ధిని ప్రసాదించి డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడి కార్యకర్తలు ప్రార్థించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 14 రోజులుగా తమకు కనీస వేతనాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు కోసం నిలువదిక సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు పండగ రోజు కూడా అర్ధాకలితో ఉండాల్సిన పరిస్థితి ఉందని మండిపడ్డారు. ప్రభుత్వ గనక స్పందించకపోతే జగన్మోహన్ రెడ్డి నీ ఇంటికి పంపడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మన్నెల రామాంజనేయులు, ఆజాం భాష , భారతి, అరుణ, రుక్మిణి సుహాసిని అరిఫా సంధ్య, రేవతి ,హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం జగన్ మనసు మార్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రత్యేక ప్రార్ధనలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ ఎస్ ఏ జెఎసి జిల్లా చైర్మన్ కె విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం ఆరవ రోజు క్రిస్మస్ సందర్భంగా జగన్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసే విధంగా ముఖ్యమంత్రి మనసు మార్చాలని శిక్ష ఉద్యోగులందరూ సామూహిక ప్రార్ధన నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఆరవ రోజు కూడా జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు కూడేరు మండలం అన్ని ఉపాధి సంఘం నాయకులు అడవిరాజు రమణ ప్రసాద్,వెంకటేష్ పారిజాత, ఈక్బాల్ బాషా శివారెడ్డి తదితరులు మద్దతు తెలియచేశారు. సమగ్ర శిక్ష ఉద్యోలు డేటా ఏంటి ఆపరేటర్లు ఎంఐ కోఆర్డినేటర్లు మండల అకౌంటెంట్లు సిఆర్పిలు మెసెంజర్లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ఐ ఈ అర్ టి లు సైట్ ఇంజనీర్లు డి పి వో సిబ్బంది కె జి భి వి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, ప్రభాకర్,సునీత, డేటా ఎంట్రీ లక్ష్మి నారాయణ,,మండల్ లెవెల్ అకౌంటెంట్ నజియ ,రామమోహన్, మెసెంజర్ కోదండ రామ్, డిపివో సిబ్బంది మనోహర్ వాణి , రాజేశ్వరి, లీలావతి కల్యాణి పాల్గొన్నారు.

# మాదిగ మహా సభను జయప్రదం చేయండి

**– బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జనవరి 5 న విజయవాడ లో జరుగు "మాదిగ మహా సభ" కరపత్రాలు జిల్లా కార్యాలయములో జాతీయ కార్యదర్శి సత్య కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు ఆదివారం ఆవిష్కరిం చారు. వారు మాట్లాడుతూ వేలాది మంది మాదిగ విద్యార్థులు, మేధావులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ శంకర్ ,సోషల్ మీడియా కన్వీనర్ జయలక్ష్మి ,మలోబులు ,పెద్దన్న ,ప్రధాన కార్యదర్సులు శ్రీధర్ ,విశ్వనాథ్ ,దేవరాజు ,తదితరులు పాల్గొన్నారు

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల పరిధిలోని చంద్రబాబు కొట్టాలకు చెందిన కృప రాజు (25) అనే వ్యక్తి సోమవారం తన ఇంటిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోగా గమనించిన స్థానికులు అతనిని హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కన్నుల పండువగా క్రిస్మస్



అమడగూరు, మేజర్ న్యూస్ : యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా మండలం లో సోమవారం క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మండల కేంద్రంలోని షారోన్ క్రిస్టియన్ చర్చి తో పాటు పలు చర్చిల లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. అమడగూరు లో క్రిస్మస్ విశిష్టతను పాస్టర్ సైమన్ వివరిం చారు. ఆయన మాట్లా డుతూ యేసుక్రీస్తు నేర్పిన విధేయత, ప్రేమ, శాంతం, దయ గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. క్రమ శిక్షణ, విధేయత తోనే మంచి ఫలితా లను, అందుకోగలమన్నారు. క్రైస్తవులు క్రిస్మస్ ప్రత్యేక గేయాలను ఆలపిం చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియ న్ సోదరులు పాల్గొ న్నారు.

# ప్రభువా.. పాలకులకు సద్బుద్ధి ప్రసాదించు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : చాలీచాలని జీతాలతో దుర్భాల జీవనం సాగిస్తూ న్యాయమైన హక్కుల సాధన కోసం ఆందోళన పాట పట్టిన అంగన్వాడీల సమ స్యలు తీర్చేలా పాలకులకు సద్బుద్ధి ప్రసాదించాలంటూ దీక్షా శిబిరంలో అంగ న్వాడీలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గత 14 రోజు లుగా తమ న్యాయ మైన హక్కుల సాధన కోసం దీక్షాసి విరాలలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీల సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం ఇటువంటి చర్యలు చేపట్టలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆటో పెద్దన్న, మండల వెంకటేష్, రజియా, ఇందుమతి, మండల వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అంగన్వా డీలు పాల్గొన్నారు.

# సమ్మెలో క్రిస్మస్ వేడుకలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :అంగన్వాడి కార్యక ర్తలు గత 14వ రోజు సమ్మెలో ఉండగా,అంగన్వాడీ కార్యక ర్తలు క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి. జి ఓబులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, మాట్లాడుతూ అంగ న్వాడీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలి. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి గ్రాడిటీ. సౌకర్యం కల్పించా లి, మినీ వర్కర్లను మెయి న్ వర్కర్లుగా గుర్తించి మెయిన్ వర్కర్ తో పాటు జీతం ఇవ్వాలి. ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలి.ఆయాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి.ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ఈ కార్యక్ర మంలో సిఐటియు మండల అధ్యక్షులు కుల్లాయప్ప ప్రధాన కార్యదర్శి శ్రీరాములు అంగన్వాడీ



యూని యన్ లీడర్లు రంగ మ్మ, ఆశీర్వదమ్మ వరలక్ష్మి, మణిమాల, కిష్టమ్మ, వరలక్ష్మి, ఆశీర్వాదమ్మ, సరళ మ్మ. పద్మావ తమ్మ, లక్ష్మీదేవి, కిష్టమ్మ, పద్మావతి, అశ్వనమ్మ, మినీ వర్కర్లు కమల మ్మ, శశికళ కుమారి, తదితరులు అంగన్వా డీ వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం



అమడగూరు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి సోమ వారం కదిరి పట్టణానికి చెందిన ఏపీ పెన్షనర్స్ అషోషియేషన్ సభ్యు లు ఆర్ . నరసిం హారెడ్డి, పి .ఆత్మా రెడ్డి గారు,బి.వి శివారెడ్డి , పవన్, దనుంజైరావు, వెంకటరాయుడు, షేక్షావలి,జి.పారేసు, నాగిరెడ్డిలు రూ. 10,000 సరుకులు తోపాటు ఆర్థిక రూ. 9,500 రూపాయలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఏపీ పెన్సర్స్ అసోసియేషన్ సభ్యు లు మాట్లాడుతూ మారు మూల ప్రాంత మైన ఆమడగూరు మండలంలో శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమం నెలకొ ల్పడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి నిస్వా ర్థంతో వృద్ధులకు సేవ చేయడం పై ఆమె దాతృత్వాన్ని వారు అభినందించారు. వృద్ధులకు సేవ చేయాలని దృఢ సంకల్పముతో ఆశ్రమ ము లో ఉన్న అనా ధలను హక్కుల చేర్చు కొని మంచి మనసుతో వృద్ధశ్రమును నిర్వహి స్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తు న్న ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణ్ జ్యోతి ని వారు అభినందిం చారు. భవిష్యత్తులో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్ర మానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని వారు పేర్కొ న్నారు. ఆశ్రమ నిర్వా హకులు అరుణ జ్యోతి మాట్లాడుతూ మీలాం టి పెద్దల ఆశీస్సుల తోపాటు, వృద్ధాశ్ర మానికి సహాయ సహ కారాలు అందించిన ఏపీ పెన్సర్లు అసోసియేషన్ సభ్యులకు అరుణ్ జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తి శ్రద్దలతో క్రిస్మస్ వేడుకలు

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం లోని క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం దొడ్డేరి గ్రామం లోని చర్చిలో క్రిస్టియన్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలు, క్రిస్మస్ ట్రీ లతో సుందరంగా అలంకరణ చేసిన చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.పెద్దలు, చిన్నలు శాంతా క్లాజ్ వేసాధారణల తో చర్చి లో సందడి చేస్తూ పండుగను చేసుకున్నారు. ప్రార్థన మందిరం లో క్రిస్తు జననాన్ని వివరించే బొమ్మల ప్రదర్శన అకట్టున్నాయి.ఒకరి కొకరు శుభాకాంక్షల తెలుపుకున్నారు. పలు గీతలను అలంపించారు. చిన్నారుల నృత్యం చిత్రాలు కూడ ఆకట్టుకున్నాయి. చర్చిలో పాల్గొన్న వారందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు.



# డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం



తనకల్లు, మేజర్ న్యూస్ :అంగ న్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తమ న్యాయమైన డిమాం డ్లను పరిష్కరిం చాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగనవా డీలు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని అంగనవాడీలు నిర్వహిస్తున్న 14వ రోజు సమ్మె భాగంగా సోమవారం వినూత్న రీతిలో గడ్డి తింటూ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలు గున్నర సంవత్సరం వైకాపా ప్రభుత్వం అధికారంలో అంగన్వాడీ కార్యక ర్తలకు ?1000 ఆయాలకు కేవలం 500 రూపాయలు మాత్రమే పెంచి చేతులు దులుపు కున్నది అన్నారు. అంతే కాకుండా టి.ఏ డి. ఏ. అలవెన్సులు సకాలంలో చెల్లించ లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా న్యాయమైన కోరికల ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేమన్న అంగనవాడి యూనియన్ నాయకులు భాగ్యమ్మ, నాగలక్ష్మి లతోపాటు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఉంటాయి..

తనకల్లు, మేజర్ న్యూస్ : విశ్వమానవాళికి తన ప్రేమాతత్వంతో వెలుగులు పంచిన కరుణా మయుడు ఏసుక్రీస్తు అని ఆయన బోధనలు శాంతి స్వేచ్ఛ ప్రేమ దయ మార్గాలు నేటి మానవాళికి ఎంతో అవసరమని ఆయన ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటా యని పాస్టర్ సురేష్ పేర్కొన్నారు. సోమవరం మండల పరిధిలోని చీకటి మానిపల్లి లో సోమవారం క్రిస్మస్ సందర్భంగా పాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్సహా యులపై కరుణ సాటివారిపై ప్రేమ క్షమా గుణము సహనము దాతృత్వము త్యాగము లాంటి అన్ని తన జీవితం జీవితం ద్వారా మానవాళికి ఏసుప్రభువు మహెూ న్నత సందేశాలను ఇచ్చారని తెలిపారు. అందుకే ప్రత్యేకించి డిసెంబర్ మాసంలో 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఆయన పేరిట క్రిస్మస్ సంబరాలు నిర్వహించు కోవడం జరుగు తున్న దన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేస్ పాస్టర్ సురేష్ నరసింహులు, తదితరులు పాల్గొ న్నారు.





## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి కేవలం తన స్వార్థ రాజకీయాలు చేసుకుంటూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు, మరల రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలని గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం కత్రిమల గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ హిమబిందు ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడపగడప తిరుగుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబువి రాష్ట్ర ప్రజల కోసం మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత ప్రయాణం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి చెందాలంటే మనమందరం కలిసికట్టుగా ఉండి 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుంటే మనకు మన పిల్లల భవిష్యత్తు కు గ్యారెంటీ చెప్పే నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని జనసేన పార్టీ అధ్యక్షుడు కూడా అన్ని విధాల ఆలోచన చేసి కలిసి పోటీ చేస్తామని చెప్పడం చాలా సంతోషకరమైన విషయం ఏది ఏమైనా గుంతకల్ నియోజకవర్గం గ్రూపు రాజకీయాలు మాని మనమందరం కలిసికట్టుగా పని చెయ్యాలి ప్రతి ఒక్క కార్యకర్త సైనికులలో పనిచేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.